News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :22 | ఖమ్మం | బుధవారం, మార్చి 12, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలం



- మనం ఇవ్వని హామీలూ అమలుచేశాం
- ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల పైనా చేతులెత్తేసింది
- సభలో ప్రజాసమస్యలపై నిలదీయాలి
- బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులకు మద్దతు
- భారాస శాసనసభాపక్ష సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం

గత 14 నెలల పాలనలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇవ్వని హామీలను కూడా భారాస ప్రభుత్వ హయాంలో అమలు చేశామని.. కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలనే అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. బుధవారం నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన భారాస శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సుమారు 3 గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధినేత దిశానిర్దేశం చేశారు. "భారాస ప్రభుత్వ హయాంలో రైతును రాజును చేశాం. సాగునీరు, 24 గంటల కరెంటు, రైతుబంధు, గిట్టుబాటు ధర అందించాం. ఇప్పుడు కాంగ్రెస్ 14 నెలల పాలనలో రైతులు అరిగోస పడుతున్నారు.

వివరాలు 2లో..

# టన్నెల్‌లోకి రోబో



(ఊహాచిత్రం)

## 110 మందితో కూడిన రెస్క్యూ టీం కూడా..

## ఎస్ఎల్బీసీలో గల్లంతైన ఏడుగురి కోసం సెర్చ్

- నాన్ స్టాప్ గా వస్తున్న నీటి ఊట, పేరుకు పోతున్న బురద
- టీబీఎం మిషన్ కట్ చేసి శిథిలాలను తొలగిస్తూ ముందుకు
- 13.200 కి. మీ వరకు లోకో ట్రైన్ ద్వారా.. తర్వాత కాలినడకన

వివరాలు 2లో..

మహబూబ్ నగర్/హైదరాబాద్: సొరంగంలో గల్లంతైన ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇవాళ రోబోను రంగంలోకి దించారు. మొత్తం 8 మందిలో గుర్ ప్రీత్ సింగ్ మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. కేరళకు చెందిన కేడావర్ డాగ్స్, జీపీఆర్ సిస్టం ద్వారా గుర్తించిన ప్రదేశాల్లో సింగరేణి కార్మికులు, ర్యాట్ హోల్ మైనర్లు తవ్వకాలు జరిపినా ఫలితం లేక పోయింది. దీనికి తోడు పై నుంచి నిరంతరంగా నీటి ఊట వస్తుండటం, బురద పేరుకుపోతుండటంతో రెస్క్యూ ఆపరేషన్ లోకి రోబోను రంగంలోకి దించారు అధికారులు. చివరి పాయింట్ వద్ద

# మండే ఎండల నుంచి శ్రీవారి భక్తులకు రిలీఫ్.. తిరుమలలో భారీ వర్షం..



కలియుగ వైకుంఠం తిరుమలలో వర్షం దంచికొట్టింది.. ఉన్నట్టుండి ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మంగళవారం ( మార్చి 11 ) సాయంత్రం కురిసిన భారీ వర్షానికి తిరుమలలో దుకాణాలు నీటి మునిగాయి.గత కొన్ని రోజులుగా ఓ వైపు మండిపోతున్న ఎండలు, ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనానికి

వివరాలు 2లో..

# కేసీఆర్‌కు జీతం ఇవ్వొద్దు స్పీకర్ కు కాంగ్రెస్ నేత లేఖ..




మాజీ సీఎం కేసీఆర్ కు జీతం నిలిపివేయాలంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు లేఖ రాశారు కాంగ్రెస్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్. మంగళవారం ( మార్చి 11 ) స్పీకర్ ను కలిసిన రాజశేఖర్ లేఖను సమర్పించారు. కేసీఆర్ ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీకి రావడం లేదని.. ఆయనకు జీతభత్యాలు

వివరాలు 2లో..

# పాక్‌లో రైలు హైజాక్

- కాల్పుల్లో 30 మంది భద్రతా సిబ్బంది మృతి?
- బలోచ్ మిలిటెంట్ల చెరలో 182 మంది!
- 80 మందిని కాపాడిన ప్రభుత్వ దళాలు
- 13 మంది తీవ్రవాదుల హతం




పాకిస్థాన్‌లో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు మంగళవారం చెలరేగిపోయారు. ప్రయాణికుల రైలుపై దాడికి దిగి, హైజాక్ చేశారు. ఆరుగురు భద్రతా సిబ్బందిని చంపేశారు. అయితే, ఈ సంఖ్య 30 దాకా ఉండొచ్చని అనధికార సమాచారం. మిలిటెంట్లు 182 మందిని బందీలుగా పట్టుకున్నారు. వీరిలో ఎక్కువమంది

వివరాలు 2లో..

# నేటి నుంచే అసెంబ్లీ 17న లేదా 19న బడ్జెట్

- తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ స్పీచ్
- 14న హోలీ హాలిడే 17న లేదా 19న బడ్జెట్
- సభ ముందుకు రానున్న 42% బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు

వివరాలు 2లో..



# ఆడుకుందాం రండి...

## ఎమ్మెల్యేలను క్రీడా పోటీలకు ఆహ్వానించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



- ఎమ్మెల్యేల ఒత్తిడి తగ్గించేందుకు క్రీడా, సాంస్కృతిక పోటీలు
- ఈ నెల 18, 19, 20 తేదీల్లో ఎమ్మెల్యేలకు పోటీలు
- విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం

వివరాలు 2లో..

# పోలవరానికి మరో రూ.2,705 కోట్ల అడ్వాన్స్

- కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖల పచ్చజెండా
- ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.5,512 కోట్లు
- ఇన్ని నిధులు కేంద్రం ఇవ్వడం ఇదే తొలిసారి



పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సుమారు మరో రూ.2,705 కోట్లు అడ్వాన్స్‌గా విడుదల చేసేందుకు పచ్చజెండా ఊపింది. త్వరలోనే ఆ నిధులు రాష్ట్రప్రభుత్వానికి, అక్కడి నుంచి సింగిల్ నోడల్

వివరాలు 2లో..

# వాలంటీర్లను రాజకీయంగా వాడుకొని వదిలేసింది జగనే



- వైసీపీ దగా పోరాటాలు చేస్తోందని విమర్శ
- యువత, విద్యార్థులను మోసం చేసింది వైసీపీ ప్రభుత్వమేనని ఆగ్రహం
- వాలంటీర్లను రాజకీయంగా వాడుకొని వదిలేసింది జగనేనని వ్యాఖ్య
- ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నామని వెల్లడి

వివరాలు 2లో..

# రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం

- 15 నుంచి ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తుల స్వీకరణ
- జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వెల్లడి

వివరాలు 2లో..



# ఆర్ఆర్ఆర్‌పై నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు

- అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని గడ్కరీ హామీ ఇచ్చారన్న మంత్రి
- అన్ని క్లియరెన్స్ లు వచ్చాక నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతానని చెప్పారని వెల్లడి
- హైదరాబాద్-మచిలీపట్నం రహదారి కోసం రెండు ప్యాకేజీలుగా టెండర్లు పిలుస్తున్నట్లు వెల్లడి

వివరాలు 2లో..



# నేటి నుంచే అసెంబ్లీ 17న లేదా 19న బడ్జెట్

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి మొదలు కానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్తో పాటు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సభ ఆమోదం తీసుకోనున్నారు. నేడు తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి..గవర్నర్ ప్రసంగం ఉంటుంది. గవర్నర్ ప్రసంగం పై మరుసటిరోజు ధన్యవాద తీర్మానం ఉంటుంది. 14న హోలీ కావడంతో సభ జరగదు. ఒకవేళ ధన్యవాద తీర్మానం చర్చ కౌన్సిల్లో పూర్తి కాకపోతే 15న కూడా దానిపై చర్చించే చాన్స్ ఉంది. 17న ఎస్సీ వర్గీకరణ బిల్లుపై, 18న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులపై అసెంబ్లీలో చర్చించి ఆమోదం తీసుకుంటారని సమాచారం. ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్ను ప్రవేశపె ట్టనున్నట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత పద్దులపై చర్చించనున్నారు. నెలఖారు వరకు బడ్జెట్ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. ఒకవేళ రాష్ట్ర బడ్జెట్ను 17న పెడితే చివరలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు పెట్టే అవకాశం ఉంటుంది. బీఏసీ సమావేశంలో చర్చించిన తరువాత సభ నిర్వహించే రోజులపై పూర్తి క్లారిటీ రానుంది.

**బీసీ, ఎస్సీ ఎజెండాతో ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు**

బడ్జెట్ సమావేశాలు ఈసారి గరం గరంగా సాగనున్నట్లు తెలుస్తున్నది. మాజీ సీఎం, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సభకు హాజరవుతానని సంకేతాలు పంపించారు. దీంతో మొత్తం బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు రోజూ ఆయన వస్తారా లేక ఒకటి, రెండు రోజులు మాత్రమే వస్తారా? అనేదానిపై క్లారిటీ లేదు. ప్రతిష్ఠాత్మకమైన 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులతో పాటు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించనుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో సభలో వ్యవహరించనున్నట్లు తెలుస్తున్నది. ఇందుకోసం గత ప్రభుత్వం పదేండ్లలో బీసీలు, ఎస్సీలకు ఏం చేసిందనే దానిపై బీఆర్ఎస్ ను ఎండగట్టనుంది. దేశవ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు తగిన విధంగా రిజర్వేషన్లు కల్పించాలని బీజేపీ ని కార్నర్ చేయనుంది. సాగు, తాగునీటితో పాటు రుణమాఫీ, రైతు భరోసా, గురుకులాలు, గ్యారంటీల అమలుపై అధికార పక్షాన్ని ప్రతిపక్షాలు ఇరుకున పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి.

**అన్ని ప్రశ్నలకు అధికారులు పూర్తి సమాధానాలు పంపాలి: సీఎస్**

అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు సంబంధించి ఉన్నతాధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు.

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆఫీసర్లకు ఆమె సూచించారు. బడ్జెట్ సెషన్లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సీఎస్ స్పష్టంచేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలం

- మొదటి పేజి తరువాయి

మనం హామీ ఇవ్వని.. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను అమలుచేసి ప్రజలకు సంక్షేమాన్ని అందించాం. రాష్ట్రంలో రెండుసార్లు కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2,500 ఇస్తామన్న హామీని అమలుచేయడం లేదు. పింఛన్ పెంపు లేదు. గురుకులాలను మనం అద్భుతంగా తీర్చిదిద్దితే.. కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించింది. గురుకుల విద్యార్థులు ఆకలికేకలతో అలమటిస్తున్నారు. రైతులు, నేతన్నలు, విద్యార్థులు, ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మిషన్ భగీరథ ద్వారా మన ప్రభుత్వం ఇంటింటికీ తాగునీరు అందిస్తే.. కాంగ్రెస్ సర్కారు వైఫల్యంతో ప్రజలు తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభుత్వంలో విద్యుత్ కోతలు పెరిగిపోయాయి. మన హయాంలో పరిశ్రమలను పెద్దఎత్తున తీసుకొస్తే.. ఇప్పుడు అవి ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి.

**రాజీలేని పోరాటం చేయాలి**

ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలి. భారాస మీద సర్కారు చేస్తున్న తప్పుడు నిందలను తిప్పికొట్టాలి. రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలపై అసెంబ్లీ, మండలిలలో కొట్లాడాలి. ఎండిన పంటలు, అందని కరెంటు, దక్కని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు.. తదితర రైతు సమస్యలు, తాగునీటి కొరతపై సభల్లో గొంతు వినిపించాలి. బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులకు మద్దతుగా గళం విప్పాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై నిలదీయాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్, పీఆర్సీ అమలుపై సర్కారును ప్రశ్నించాలి. మహిళలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఒత్తిడి తేవాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్లు విడుదల చేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, దళిత బంధును నిలిపివేయడం, గొర్రెల పెంపకం, చేపల పంపిణీ వంటి వాటిపై అసెంబ్లీ, మండలిలలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. ఆరు గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని ఎండగట్టాలి.

**ప్రతి అంశంపై లోతుగా అధ్యయనం చేయండి**

సభల్లో ఇంకా ప్రభావవంతంగా ప్రజాసమస్యల మీద పోరాడేందుకు.. సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు శాసనసభ, మండలిలలో ముగ్గురు చొప్పున పార్టీ డిప్యూటీ ఫ్లోర్లీడర్లను నియమిస్తాం. ఆ పేర్లను త్వరలో ప్రకటిస్తా. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న రోజుల్లో.. భారాస శాసనసభ, మండలి సభ్యులందరూ నిర్ణీత సమయానికంటే కనీసం అరగంట ముందే హాజరు కావాలి. సమావేశాలు జరిగినన్ని రోజులూ అంశాల వారీగా సన్నద్ధమవ్వండి. ప్రతి అంశంపైనా లోతుగా అధ్యయనం చేయండి. ఎవరెవరు ఏ అంశంపై మాట్లాడతారనేది ముందే నిర్ణయించుకోవాలి" అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

**నేడు అసెంబ్లీకి కేసీఆర్**

అసెంబ్లీ సమావేశాల తొలిరోజైన బుధవారం గవర్నర్ ప్రసంగానికి భారాస అధినేత కేసీఆర్ హాజరు కానున్నారు.

# వాలంటీర్లను రాజకీయంగా వాడుకొని వదిలేసింది జగనే

వైసీపీ నాయకులకు పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎక్కడా పారదర్శకత పాటించ లేదని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గత ఐదేళ్లు యువత, విద్యార్థులను మోసం చేసి ఇప్పుడు యువత పోరు అంటూ కార్యక్రమాలు చేపట్టడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. వైసీపీ నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్లే ఈ రోజు యువత, విద్యార్థులకు ఈ దుస్థితి తలెత్తిందని అన్నారు. ఆర్థికంగా ఎన్ని సమస్యలు ఎదురైనా ఎన్నికల వాగ్దానాలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.మంగళవారం కాకినాడలో మీడియాతో మాట్లాడుతూ, వ్యవస్థలను జేబు సంస్థలుగా మార్చేసి వైసీపీ నాయకులు రాష్ట్ర ప్రజలను దగా చేశారని మండిపడ్డారు. యువత, విద్యార్థులను మోసం చేసి ఇప్పుడు పోరాటం చేస్తామని మాట్లాడటానికి సిగ్గుండాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తమను మోసం చేసిందని యువత నమ్మినందువల్లే సార్వత్రిక ఎన్నికల్లో, మొన్న జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పారని అన్నారు. వైసీపీ వాళ్లవి దగా పోరాటాలని వ్యాఖ్యానించారు.

**వాలంటీర్ల జీవో కూడా పొడిగించలేదు**

44 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని వైసీపీ అధినేత గొప్పలు చెప్పుకున్నారని, వాళ్లు ఇచ్చామని చెప్పుకొనే ఉద్యోగాల్లో వాలంటీర్లు కూడా ఉన్నారని ఎద్దేవా చేశారు. వాళ్లకు గత ప్రభుత్వంలోనే గడువు ముగిసినా పొడిగించేందుకు ఎటువంటి జీవో జారీ చేయలేదని, జీవో ఇవ్వకుండానే ఎన్నికలకు వెళ్లి జగన్ వాలంటీర్లను దగా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాగానే అన్ని నివేదికలు తెప్పించుకుని చూస్తే వాళ్ల గడువు తీరిందని తేలిందని వెల్లడించారు. జగన్ ఎన్నికలకు ముందు ఎప్పుడు మాట్లాడినా వాలంటీర్లకు జీతాలు పెంచుతామని చెప్పాడు తప్ప, వాళ్ల అగ్రిమెంట్ రెన్యువల్ చేస్తామని మాత్రం చెప్పలేదని గుర్తు చేశారు.

## పోలవరానికి మరో రూ.2,705 కోట్ల అడ్వాన్స్

- మొదటి పేజి తరువాయి

ఖాతాకు చేరనున్నాయి. తాజాగా ఇచ్చిన ఈ అడ్వాన్స్తో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం పోలవరానికి రూ.5,512 కోట్లు ఇచ్చినట్లయింది. ఇందులో రూ.5,048 కోట్లు అడ్వాన్స్గా ఇచ్చినట్లే లెక్క. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాక 2014 నుంచి ఇప్పటివరకు ఏ ఆర్థిక సంవత్సరంలోనూ ఇంత మొత్తంలో కేంద్రం నిధులు ఇవ్వలేదు. పైగా గతంలో మొదట రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేస్తే ఆనక కేంద్రం రీయింబర్స్ చేసేది. అలాంటిది ఇప్పుడు ఒక్క ఆర్థికసంవత్సరంలోనే రూ.5వేల కోట్లకు పైగా అడ్వాన్స్గా ఇచ్చింది. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండడంతోనే ఇది సాధ్యమైందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ ఇంత వేగంగా నిధులు రాబట్టిన దాఖలాలు లేవని పోలవరం అధికారులే వ్యాఖ్యానిస్తున్నారు.కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడగానే రూ.12,157 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్గా ఇచ్చేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. తర్వాత రూ.2,807 కోట్లు ఇచ్చింది. ఇందులో పాత బిల్లుల రీయింబర్స్మెంట్ కొంత అయితే రూ.2,348 కోట్లు అడ్వాన్స్ నిధులే. అందులో 75% నిధులు ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే మరో విడత అడ్వాన్స్ నిధులు ఇస్తామని ప్రకటించింది. ఇందుకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం పనులు, పునరావాసం బిల్లులు చెల్లించి, ధ్రువీకరణ పత్రాలు సమర్పించింది. ఈ నేపథ్యంలో తాజాగా రూ.2,700 కోట్లు అడ్వాన్స్ ఇచ్చేందుకు ఫైలు ముందుకు కదిలింది.

**తొలుత రూ.1,300 కోట్లకే అనుమతి**

రెండోవిడత రూ.2,705 కోట్ల అడ్వాన్స్గా పోలవరం అధికారులు, పోలవరం అథారిటీ, కేంద్రజలశక్తి శాఖ వరకు ఫైలు నడిచినా ఆ తర్వాత ఆర్థికశాఖలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రూ.1,300 కోట్లే ఇచ్చేలా ఉత్తర్వులు సిద్ధమయ్యాయి. తిరిగి ఫైలు కేంద్ర జలశక్తికి చేరింది. రాష్ట్ర పెద్దలు కేంద్రంతో సంప్రదింపులు జరిపిన తర్వాత మళ్లీ ఆ ఫైలులో కదలిక, మార్పు వచ్చాయి. దీంతో రూ.2,705 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ వారంలోనే ఆ నిధులు రాష్ట్రానికి రానున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం బడ్జెట్లో కేటాయించిన నిధులన్నీ వచ్చినట్లే. రాబోయే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రూ.5,936 కోట్లు బడ్జెట్లో కేటాయించింది. పాత నిధులు పూర్తిగా, ఇప్పుడు ఇచ్చిన నిధుల్లో 75% ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే ఏప్రిల్ తర్వాత మళ్లీ కొత్త నిధులు తీసుకోవచ్చు. ప్రస్తుత నిధులతో ఆరు నెలల పాటు పోలవరం పనులకు ఎలాంటి ఢోకా ఉండబోదని అధికారులు పేర్కొంటున్నారు.

**వరుసగా పోలవరం భేటీలు**

పోలవరం ప్రాజెక్టుపై త్వరలో వరుస భేటీలు జరగనున్నాయి. మార్చి 18న కేంద్ర జలసంఘంలోని డిజైన్ల విభాగం డైరెక్టర్ ఒక సమావేశం ఏర్పాటుచేశారు. కేంద్ర జలశక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ సమావేశానికి ముందు ఇలాంటి సమావేశం ఒకటి ఉంటుంది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ పురోగతిని సమీక్షించేందుకు మార్చి 17న ఒక సమావేశం ఏర్పాటుచేసింది. పోలవరంపై అంతర్రాష్ట్ర అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీంకోర్టులో ఉన్న కేసు అనుసంధానంగా తెలంగాణ రాష్ట్రంలోని అంశాలు పరిష్కరించేందుకు మార్చి 27న ఒక సమావేశం పోలవరం అథారిటీ ఏర్పాటుచేసింది.

# పాక్‌లో రైలు హైజాక్

- మొదటి పేజి తరువాయి

భద్రతా సిబ్బందే ఉన్నారు. దాడి సమయంలో జాఫర్ ఎక్స్ప్రెస్లో దాదాపు 500 మంది వరకు ప్రయాణికులున్నారు. కాగా, పాకిస్థాన్ భద్రతా బలగాలు అక్కడికి చేరుకుని, 13 మంది మిలిటెంట్లను మట్టుబెట్టాయి. 80 మంది ప్రయాణికుల్ని సురక్షితంగా కాపాడాయి. రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. సమస్యాత్మక బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వత ప్రాంతమైన క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్కు రైలు వెళ్తుండగా మిలిటెంట్లు దాడికి తెగబడ్డారు. ఈ రైలు మార్గంలో 17 సొరంగాలు ఉండగా.. 8వ సొరంగం వద్ద మిలిటెంట్లు ట్రాక్ను పేల్చి జాఫర్ ఎక్స్ప్రెస్ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఆ తర్వాత రైలును చుట్టుముట్టి భారీస్థాయిలో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రైలు డ్రైవరు సహా పలువురు ప్రయాణికులు గాయపడినట్లు తెలుస్తోంది.

**అందర్నీ చంపేస్తాం..**

ఈ దాడి తమ పనే అని వేర్పాటువాద మిలిటెంట్ గ్రూపు బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించింది. ప్రభుత్వం తమపై ఏదైనా మిలటరీ ఆపరేషన్కు ప్రయత్నిస్తే.. భద్రతాదళాలు వెనక్కు తగ్గకపోతే అందరినీ చంపేస్తామని మిలిటెంట్లు బెదిరించారు. మహిళలు, చిన్నారులను విడిచిపెట్టినట్లు బీఎల్ఏ చెబుతున్నప్పటికీ.. వారిని రక్షణ కవచాలుగా వాడుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రక్షణ కోసం మరో రైలును అక్కడకు పంపించామని వివరించాయి. పాక్లోని బలోచిస్థాన్కు ఇరాన్, అఫ్గానిస్థాన్ సరిహద్దులు ఉన్నాయి. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చైనా - పాకిస్థాన్ ఆర్థిక నడవా (సిపెక్) బలోచిస్థాన్ మీదుగా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సిపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తుండగా.. తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదొక ఎత్తుగడ అని, దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు భావిస్తున్నారు.

**గ్రేటర్ బలోచిస్థాన్ ఏర్పాటే లక్ష్యం**

పాకిస్థాన్లోని దాదాపు 44 శాతం భూభాగం తన సొంతమైన బలోచిస్థాన్ ప్రావిన్సులో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. వీటి ఆదాయం పాక్ ఖజానా నింపుతోంది. కోటిన్నర జనాభా గల ఈ పర్వత రాష్ట్రంలో మాత్రం అత్యధిక పేదరికం ఉంది. 1947 నాటికి ఈ ప్రాంతం పలువురు స్థానిక పాలకుల అధీనంలో ఉండేది. వీరిలో శక్తిమంతుడైన అహ్మద్ యార్ ఖాన్ స్వతంత్ర బలోచ్ రాష్ట్రం కావాలని పట్టుబట్టారు. అలా చేస్తే బలోచిస్థాన్లో సోవియట్ యూనియన్ (రష్యా) తిష్ఠ వేస్తుందని బ్రిటిషర్లు ఆందోళన చెందారు. పాకిస్థాన్ సైన్యం బలోచ్ భూభాగంలోకి ప్రవేశించి ఒత్తిడి తీసుకురావడంతో 1948 మార్చి 27న అహ్మద్ యార్ ఖాన్ విలీనపత్రంపై బలవంతంగా సంతకం చేయాల్సి వచ్చింది. నాటి నుంచీ ఈ ప్రాంతంలో రగులుతున్న అసంతృప్తి నేటికీ చల్లారలేదు. ఈ నేపథ్యంలో 2000 సంవత్సరంలో పుట్టిందే 'బలోచ్ లిబరేషన్ ఆర్మీ' (బీఎల్ఏ). సహజ వనరులను కాపాడుకొని, గ్రేటర్ బలోచిస్థాన్ ఏర్పాటు చేసుకోవడమన్నదే వీరి లక్ష్యం. గత అయిదేళ్లుగా ఈ పోరాటం తన పంథా మార్చుకొని మిలిటెన్సీ బాట పట్టింది. సాయుధ పోరాటాలు చేస్తున్న వివిధ దళాలు ఏకమై 'బలోచ్ నేషనల్ ఆర్మీ' ఏర్పాటు చేశాయి. పాక్తోపాటు అమెరికా, బ్రిటన్ బీఎల్ఏను ఉగ్రసంస్థగా ప్రకటించాయి.

### మండే ఎండల నుంచి శ్రీవారి భక్తులకు రిలీఫ్..

# తిరుమలలో భారీ వర్షం..

- మొదటి పేజి తరువాయి

ఈ భారీ వర్షం కాస్త ఉపసమాంమ్ ఇచ్చిందనే చెప్పాలి. తెలుగు రాష్ట్రాల్లో జనం వేసవి తాపం తట్టుకోలేక నానా తంటాలు పడుతూ భయటికి రావాలంటేనే భయపడుతున్న క్రమంలో. తిరుమలలో మాత్రుం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మండు వేసవిలో సైతం ఒక్కసారిగా కురిసిన వర్షానికి తిరుమల కొండపై వాతావరణం చల్లబడింది. వర్షంలో తిరుమల గిరుల అందాలను చూసిన వెంకన్న భక్తులు తనివితీరా ఆస్వాదించారు. ఓ పక్క వెంకన్న నామస్మరణ.. మరోపక్క మనసును ఆహ్లాదపరిచే జడివానలో పరవశించిపోయారు శ్రీవారి భక్తులు. భారీ వర్షంలో తిరుమల అందాలను వీడియోలు, ఫోటోల్లో బంధిస్తున్నారు. ఓ పక్క భక్తి భావం, మరోపక్క వర్షానికి ప్రకృతి అందాలన్ని తిరుమల కొండపై ఒకేచోట రాశి పోయినట్లు ఉండటంతో కళ్ళు తిప్పుకోలేకపోతున్నామని అంటున్నారు భక్తులు.

# ఆర్ఆర్ఆర్‌పై నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు

రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్ లు వచ్చాక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

గడ్కరీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సంగారెడ్డి-భువనగిరి-చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.

దాదాపు 95 శాతం భూసేకరణ కూడా పూర్తయిందని, రూ. 1000 కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారని తెలిపారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీ ఆదేశించినట్లు చెప్పారు.

హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతోందని, దీంతో గుడిమల్కాపూర్ నుంచి విజయవాడకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులకు గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

# కేసీఆర్‌కు జీతం ఇవ్వొద్దు స్పీకర్ కు కాంగ్రెస్ నేత లేఖ..

- మొదటి పేజి తరువాయి

నిలిపివేయా లని లేఖలో పేర్కొన్నారు రాజశేఖర్. కేసీఆర్ ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీకి రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపించారు.ఇదిలా ఉండగా.. కేసీఆర్ బడ్జెట్ సెషన్స్ కి హాజరవుతారని స్పష్టం చేశారు కేటీఆర్. గత ఏడాది బడ్జెట్ సమావేశాలకు ఒక్కరోజు హాజరై వెళ్లిపోయిన కేసీఆర్.. ఈ ఏడాది కూడా ఒక్కరోజే బడ్జెట్ సమావేశాలకు హాజరు కానున్నారని తెలుస్తోంది. ఇటీవలే పాస్ పోర్టును మార్చుకున్న కేసీఆర్ దంపతులు త్వరలోనే విదేశాలకు వెళ్లే యోచనలో ఉన్నారనే ప్రచారం సాగుతోంది. కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కాకపోవడాన్ని అధికార కాంగ్రెస్ చాలా రోజులుగా తప్పు పడుతూ వస్తోంది. ముఖ్యమంత్రి సహా మంత్రులంతా విమర్శలు చేస్తున్నారు. కేసీఆర్ అపారమైన అనుభవంతో తమకు మార్గనిర్దేశనం చేయాలంటూ సీఎం రేవంత్ పలుమార్లు అసెంబ్లీ వేదికగానే పేర్కొన్నారు. అయినా కేసీఆర్ అసెంబ్లీలో అడుగు పెట్టలేదు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ లోకి రోబో: 110 మందితో రెస్క్యూ టీం..

- మొదటి పేజి తరువాయి

గల్లంతైన వారి మృతదేహాలు లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దీంతో హైదరాబాద్కు చెందిన అన్వి రోబో తో నిపుణులు రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా లోపలికి వెళ్లారు. 13.200 కిలోమీటర్ల వరకు లోకో ట్రైన్ ద్వారా చేరుకుంటారు. అక్కడనుండి 13.850 కిలోమీటర్ల వరకు కాలినడకన శిథిలాలు, మట్టి, బురద, రెండు ఎస్కవేటర్ల మట్టి, శిథిలాల మధ్య జాగ్రత్తలు పాటిస్తూ చేరుకోవాల్సి ఉంటుంది. 17 రోజులపాటు నిరంతరం శ్రమించిన రెస్క్యూ బృందాలకు కార్మికుల జాడ లభించకపోవడంతో రోబో ద్వారా అయినా ఆచూకీ లభిస్తుందనే ఆశతో రంగంలోకి దింపారు. మానవులు చేరుకోలేని ప్రదేశానికి రోబోను పంపి సహాయక చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా ఉన్నతాధికారులు రెస్క్యూ ఆపరేషన్ను కొనసాగిస్తున్నారు. లోపల శిథిలాలు, మట్టి, బురద సహాయక చర్యలకు అడ్డంకిగా మారడంతోపాటు నీటి ఊట కొనసాగుతూ ఉండటంతో సహాయక బృందాలు జాగ్రత్తలు పాటిస్తున్నారు.

# ఆడుకుందాం రండి...

రండి... క్రీడా పోటీల్లో పాల్గొనండి అంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. నిత్యం ప్రజాసేవలో తలమునకలయ్యే రాజకీయ నేతలకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించేందుకు క్రీడా, సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ పోటీలు మార్చి 18 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రజాప్రతినిధులకు రిలీఫ్ కలిగించడంలో ఎంతో సహాయపడతాయని, అందుకే ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఎమ్మెల్యేలందరినీ కోరానని అయ్యన్న పాత్రుడు వెల్లడించారు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించానని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని వివరించారు.

# రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం

రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రూ.6 వేల కోట్లు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "యువత అభ్యున్నతి గురించి గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగ యువతీ, యువకులు స్వయంఉపాధి పథకాలు అందక ఇబ్బందులు పడ్డారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి గరిష్ఠంగా రూ.3 లక్షల వరకూ ఆర్థిక సాయం అందించాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తాం. నిరుద్యోగులు ఆన్లైన్లో వచ్చే నెల 5 వరకు దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తాం. లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారు.

**చాకలి ఐలమ్మ వర్సిటీలోని వారసత్వ భవనాలను పునరుద్ధరిస్తాం**

చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం నిర్మాణానికి రూ.540 కోట్లు మంజూరు చేశాం. దేశంలోనే ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రూపొందించింది. వర్సిటీలోని వారసత్వ(హెరిటేజ్) భవనాలకు మరమ్మతు చేసి పునరుద్ధరిస్తాం. ప్రధాన ద్వారం మూసీ నదికి దగ్గరగా ఉంది. పునరుజ్జీవ పథకం పూర్తయిన తర్వాత దాన్ని తిరిగి తెరుస్తాం. ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రూ.15.5 కోట్లు, నూతన భవన నిర్మాణాలకు తక్షణమే రూ.100 కోట్లు విడుదల చేస్తున్నాం" అని భట్టి వెల్లడించారు. హెరిటేజ్ భవనాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

# బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపిన కార్మికులు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఇల్లందు బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికులకు టిఫిన్ సౌకర్యం కల్పించాలని, డిస్ట్రిబ్యూషన్ వద్ద కనీస సౌకర్యాలను కల్పించాలని తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ -ఏఐటియుసి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలిపారు. మంగళవారం నాడు బంగ్లోస్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కె డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ సింగరేణి కొత్తగూడెం డైరెక్టర్స్ బంగ్లా వద్ద పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం కనీస సౌకర్యాలులో భాగంగా ప్రతిరోజు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పించాలని, బాత్రూంలు,వెహికల్ స్టాండు,డిస్ట్రిబ్యూషన్ పాయింట్ కి షెల్టరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సుదూర ప్రాంతాల నుండి పనులు చేయడానికి విచ్చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ లో సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కార్మికులు ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు.వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి సివిల్ అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్, ఏ రాజు, చుక్కయ్య, కళ్యాణ్, కృష్ణమూర్తి, మణెమ్మ, ఆదిలక్ష్మి, సుజాత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11, చుంచుపల్లి మండలం వెంకటేష్ ఖని గుట్టపై స్వయంభూ గా వెలిసిన శ్రీ భూనీల సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దయతో అందరూ బాగుండాలని కోరుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువాతో సన్మానం చేశారు.

# రెండు రోజుల మగ బిడ్డను అమ్మిన కొన్న కేసులో ముగ్గురికి జైలు శిక్ష.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,
మగ బిడ్డను అమ్మిన కేసులు సొంత తల్లిదండ్రులకు కొన్నవారికి ముగ్గురికి జైలు శిక్ష వేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే.సాయి శ్రీ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా 2016 అక్టోబర్ 7 న కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పటల్ నందు మేదరబస్తీకి చెందిన నందబాల బాల వరలక్ష్మి, నందబాల వెంకటేశ్వర్లు ( భార్యా భర్తలు ) కు మగ బిడ్డను జన్మించారు. అదే నెల 9వ తేదీన వారి రెండవ అబ్బాయికి ఆరోగ్యం బాగా లేనందున భర్త తాగుబోతు, భార్యా పిల్లలను కుటుంబం పట్టించుకోనందున భార్యాభర్తలు ఇరువురు కలిసి అప్పుడే పుట్టిన బిడ్డను సిరిసిల్లకు చెందిన గాజుల రవీందర్ కొంటాడని తెలిసి అమ్మ చూపగా, 80 వేల రూపాయలకు ఒప్పందం చేసుకొని 50 వేల రూపాయలు అడ్వాన్సా తీసుకొని 30 వేల రూపాయలు తదుపరిచేట్లుగా ఒప్పందం చేసుకొని ఆ అబ్బాయిని తీసుకొని వెళ్ళినాడు అని లక్ష్మీదేవి పల్లెకు చెందిన ఐసిడిఎస్ సూపర్వైజర్ పయ్యావుల రమాదేవి, 2016 అక్టోబర్ 13న కొత్తగూడెం 3 వ టౌన్ పోలీస్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజగోపాల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో తొమ్మిది మంది సాక్షులను విచారించిన అనంతరం ముగ్గురి పై నేరము రుజువు కాగా ముగ్గురి కి మనిషి ఒక్కంటికి మూడు సంవత్సరముల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ను అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. విశ్వశాంతి నిర్వహించారు. ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, నోడల్ ఆఫీసర్ జి ప్రవీణ్ కుమార్, కోర్ట్ లైజాన ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని, కోర్టు ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) బి.శోభన్ లు సహకరించారు.

# 40 నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలి.

- వచ్చే నెలలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి.
- ప్లాంట్ నిర్మాణానికి బి.హెచ్.ఇ.ఎల్. తో ఒప్పందం సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 11,మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా సోమవారం సాయంత్రం ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బి.హెచ్.ఇ.ఎల్.) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చు కుంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎల్.వి. సూర్య నారాయణ, డైరెక్టర్(పీ అండ్ పీ) కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం. సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బి.హెచ్.ఇ.ఎల్. నుంచి జనరల్ మేనేజర్ మరియు హెడ్ పార్థసారథి దాస్, జీఎం జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. గరిష్ఠంగా నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.
ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ.. సింగరేణి పవర్ ప్లాంట్ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.
ప్లాంట్ పూర్తయితే ఏటా రూ.300 కోట్ల లాభాలు...
ఈ ఒప్పందం ప్రకారం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్ల (బి.టీ.జి.) ఏర్పాటుతోపాటు అన్ని రకాల సివిల్ తదితర అన్ని నిర్మాణాలను 48 నెలల్లో అనగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది.
ప్రస్తుతం సింగరేణి సంస్థ 2016లో పూర్తయిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతంగా నడుస్తూ కంపెనీకి ప్రతి ఏడాది సుమారు 450 కోట్ల రూపాయల వరకు లాభాలను ఆర్జించి పెడుతుంది. ఇప్పటివరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ను రాష్ట్ర అవసరాలకు అందించింది. ఈ నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పలుమార్లు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కెల్లా అత్యధికంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీ. ఎల్. ఎఫ్.) సాధిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇదే ప్రాంగణంలో సింగరేణి సంస్థ మరో యూనిట్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీనితో ఈ కొత్త ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో 300 కోట్ల రూపాయల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉంది. ఇది సింగరేణి ప్రగతికి ఎంతో దోహదపడుతుంది.

# జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఘోర అవమానం.







సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ,( సాయి కౌశిక్),మార్చ్ 11,అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఘోర అవమానం. పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహాన్ని తీసివేసి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల లో ఓ మూలకి పడవేసిన గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాన్ని తొలగించిన వారిని చట్ట పరంగా శిక్షించాలని, మహాత్మా గాంధీ విగ్రహాన్ని పున ప్రతిష్ట చేయాలని అఖిల పక్షం ఆధ్వర్యంలో నిరసన ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, కళ్లెం ఇంద్రారెడ్డి, నెల్లిపాక సాకార సంఘ అధ్యక్షుడు తుక్కని మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ కమటం వెంకటేశ్వర రావు, టి జె ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కర్ణాకర్ రెడ్డి, టీజేఎస్ మండల అధ్యక్షుడు సుర కంటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొండ బత్తుల ఉపేందర్, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, మారోజు కృష్ణమాచారి, రామిడి సాంబిరెడ్డి, పశువుల వెంకటేష్,ఆర్యవైశ్య సంఘం గ్రామ నాయకుడు కాకర్ల రామారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పదవ తరగతి స్టూడెంట్ కు ఎగ్జామ్స్ ప్యాడ్ అందించిన

- ఉత్తమ సర్పంచ్ గా అవార్డు అందుకున్న మజీ సర్పంచ్
- స్వర్ణలత భాగ్యరాజ్





మార్చ్ 11 (సి కె న్యూస్ ) చేగుంట :ముందస్తు పెళ్లిరోజు సందర్భంగా టెన్త్ క్లాస్ స్టూడెంట్స్కు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించడం జరిగింది బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ స్థానికతాజామాజీ సర్పంచ్ మెదక్ జిల్లా చేగుంట మండల్ చందాయిపేట గ్రామంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్, మాట్లాడుతూ గ్రామప్రజలు,గత 5, సర్పంచ్ గా ఉన్న మాకు ప్రతి విషయంలో సహకరించినందుకు పేరుపేరునా వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మన గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు విద్యార్థురాలు దేవుని ఆశీర్వాదంతో జిల్లా పరిషత్ హై స్కూల్ లో టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ కు ముందస్తుగా జరగడంతో స్టూడెంట్స్కు, మా 15వ పెళ్లిరోజు సందర్భంగా, ఎగ్జామ్ ప్యాడ్స్ అందించడం జరిగింది. స్టూడెంట్స్ ఎగ్జామ్స్ బాగా రాసి,మన గ్రామమైన చందాయిపేట కు మరియు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అలానే మెదక్ జిల్లాలో మన ఊరు మొదటి స్థానంలో ఉండేలా మంచి పేరు తేవాలని ఆకాంక్షిస్తూ టెన్త్ క్లాస్ స్టూడెంట్స్,కు ఎగ్జామ్స్ రాయబోతున్న ప్రతి ఒకరికి శుభాభివందనాలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ వి కిషన్ సారు. అమ్మఆదర్శకమిటీచైర్మన్ బుడ్డసంతోష.సీనియర్ ఉపాధ్యాయులు అజిత. విట్టల్ రెడ్డి నర్సింలు. సిద్ధ రాములు.బంగారయ్య దామోదర్. వీణ. సౌజన్య. స్వప్న. శ్రీనివాస్. రాములు. సలీం.గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్స్ ఫలితాలను నిలిపివేయాలి. కట్టెల లింగస్వామి.



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)మార్చి11: ఎస్సీ లల్లో ఏ బి సి డి వర్గీకరణ పూర్తయిన తర్వాతనే గ్రూప్స్ ఫలితాలు వెల్లడించాలని, అప్పటివరకు గ్రూప్స్ ఫలితాలు నిలిపివేయాలని మాదిగ విద్యావంతుల వేదిక నాయకులు కట్టెల లింగస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన రోజే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ప్రసంగిస్తూ, ఏ బి సి డి వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అప్పటివరకు అన్ని పోటీ పరీక్షల ఫలితాలు నిలుపుదల చేస్తామని ప్రకటించారు. ఇప్పుడు ఆ హామీని కాదని గ్రూప్1 ఫలితాలను విడుదల చేసి, మళ్ళీ మిగతా పోటీ పరీక్షల ఫలితాలను కూడా విడుదల చేయబోతున్నట్లు ప్రభుత్వం తేదీలను కూడా ప్రకటించడం అన్యాయమని అన్నారు. దీని ద్వారా మాదిగ అభ్యర్థులు పదుల సంఖ్యలో ఉద్యోగాలను నష్టపోతున్నారని అన్నారు. జనాభా దమాషా ప్రకారం వర్గీకరణ న్యాయంగా జరపి, ఏ ఒక్క ఉపకులానికి అన్యాయం జరగకుండా లోపాలను సరిచేసి వర్గీకరణ చట్టాన్ని తీసుకురావాలని ఆయన అన్నారు. అప్పటివరకు అన్ని పోటీ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని ఆయన అన్నారు.

# సోయం లక్ష్మయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 11,అశ్వాపురం మండలం టేకుల చెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని కుర్వపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన సోయం లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందినారు ఈ విషయం తెలుసుకుని మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి లక్ష్మయ్య పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.
ఈ యొక్క కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య గారు,అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అనాధ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ.

- నిర్వహించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న శ్రీ జ్యోతి అనాధ వృద్ధాశ్రమాన్ని మరియు రైటర్ బస్తిలో ఉన్న సత్య సాయి అనాధాశ్రమాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయ మూర్తి వృద్ధుల కు మరియు మానసిక వికలాంగులకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన వృద్ధులకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాధ శరణాలయం ను సజావుగా నిర్వహించాలని అన్నారు. జ్యోతి అనాధ వృద్ధాశ్రమంలో రిజిస్టర్స్ సరిగా లేకపోవడం వలన న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీ పై అపోహలు వద్దు..

- దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలి..
- మీసేవ కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వ పథకాల పట్ల దివ్యాంగులకు అవగాహన కల్పించాలి..
- మీసేవ కేంద్రాలలో అదనంగా రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.
- దివ్యాంగులకు యూనిక్ డిజబులిటీ ఐడి కార్డ్ జారీపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**
దివ్యాంగులకు యూనిక్ డిజబులిటీ ఐడి కార్డు జారీపై ఎటువంటి అపోహలు వద్దు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా,శిశు, వయోవృద్ధుల మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు, మీసేవ కేంద్ర నిర్వాహకులకు యూనిక్ డిసబిలిటీ ఐడి కార్డ్ (యు డి ఐ డి ) జారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీపై ఎన్నో రకమైన అపోహలు కలిగి ఉన్నారని, వాటిని నివృత్తి చేయడం కొరకే ఈరోజు ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

దివ్యాంగుల కు ఇకపై సదరం సర్టిఫికెట్ల జారీ విధానం ఉండదని, వారికి యూడీఐడీ కార్డులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. వైద్యులు ధ్రువీకరించిన వైకల్య శాతం సర్టిఫికెట్‌ను, దివ్యాంగుల పూర్తి వివరాలను యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. యూడీఐడీ కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు చేరుతాయన్నారు. ఈ కార్డు కోసం మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. పూర్వం సదరం ద్వారా 8 రకాల వైకల్యాలకు మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు యూనిక్ డిజబులిటీ ఈ కార్డు ద్వారా 21 రకాల వైకల్యాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యూనిక్ డిజేబులిటీ ఐడి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి 5 సేవలు అందుబాటులో ఉన్నాయని, దానిలో 1)కొత్తగా యుఐడిఐ కార్డు దరఖాస్తు,2) పాత సదరం కార్డు ఉండి యుఐడిఐ కార్డ్ కొరకు దరఖాస్తు చేసుకోవడానికి,3) కార్డు పోయిన వారు తిరిగి దరఖాస్తు చేసుకోవడం,4) కార్డుల్లో తప్పులు సరి చేయడం మరియు 5) వివిధ కారణాల వల్ల సర్టిఫికెట్ రాని వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు అన్నారు. ఈ యు ఐ డి ఐ దరఖాస్తు చేసుకోవడానికి పేరు, ఫోన్ నెంబర్, మెయిల్ ఐడి, లింగము, ఫోటో, సంతకం, ఆధార్ కార్డు నెంబరు మరియు అడ్రస్ ఉచితమైన సమాచారాన్ని నమోదు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఇంతకు ముందు సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్నవారు డి ఆర్ డి ఏ కార్యాలయం నందు సంప్రదించడం ద్వారా వారికి యూ డి ఐ డి నెంబర్ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్డు కావలసినవారు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మీసేవ కేంద్రాల్లో వివిధ అవసరాలపై వచ్చిన దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, పథకాల అమలకు వారు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేయడం ద్వారా లబ్ది పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.
దివ్యాంగుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు స్వయం ఉపాధి పథకం, వివాహ ప్రోత్సాహక బహుమతులు, దివ్యాంగులకు ప్రత్యేక పాఠశాలలు, విద్యార్థులకు స్కాలర్షిప్, బస్ మరియు ట్రైన్ ప్రయాణాలలో రాయితీ మరియు దివ్యాంగులకు అందించే ఉపకరణాలు పై దివ్యాంగులకు అవగాహన ఉండాలని ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. మీసేవ కేంద్రాలన్నిటిలోను ప్రభుత్వ పథకాలు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి బస్ పాస్ ఎలా దరఖాస్తు చేసుకోవాలి అన్నిటికీ సంబంధించిన బ్యానర్లు లేదా పోస్టర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగులకు ఉద్యోగంలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లాలో సింగరేణి, నవభారత్, ఐ టి సి లాంటి సమస్యల్లో కూడా శిక్షణ కేంద్రాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రం ద్వారా దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా చిన్న పరిశ్రమల ఏర్పాటు కు రాయితీ కల్పిస్తుందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.
మీసేవ కేంద్రాలకు వచ్చే దివ్యాంగులకు మంచి సర్వీస్ అందించాలని కలెక్టర్ సూచించారు. వివిధ అవసరాలతో మీ సేవ కేంద్రాలకు వచ్చే దివ్యాంగులు వద్ద అధిక రుసుము వసూలు చేసిన, వారికి అందించే సేవల లో అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో మీసేవ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని కలెక్టర్ సూచించారు.
ఈ సందర్భంగా ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు ఇల్లందులో తమకు బిల్డింగ్ అనుమతి అడుగగా కలెక్టర్ అవసరమైనచోట ఉపయోగం లేకుండా బిల్డింగులు నిర్మించడం కంటే ఆ డబ్బును ఉపయోగించి ఒక పరిశ్రమను స్థాపించడం ద్వారా దివ్యాంగుల ఆర్థికంగా అభివృద్ధి కి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన చెప్పారు. ఆ విధంగా ప్రణాళికల రూపొందించి తమ వద్దకు రావాలని సూచించారు. వెంటనే దివ్యాంగులందరూ తమ చప్పట్లతో కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. అలానే దివ్యాంగులు మీటింగ్లు నిర్వహించు కోవడానికి తమ పరిధిలోని రైతు వేదికలను ఉపయోగించుకోవాలని చెప్పారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా, శిశు, మరియు వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ రామ్మోహన్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సైదులు, దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, దివ్యాంగులు, మీసేవ కేంద్రాలు నిర్వహకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డకు దక్కిన గౌరవం

- పార్టీ పట్ల నిబద్ధత
- జమ దాటని అధిష్టాన నిర్ణయం



**సీకే న్యూస్ మిర్యాలగూడ (వేములపల్లి) మార్చి11**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్లమండలానికి చెందిన కేతావత్ శంకర్ నాయక్ ఒక గిరిజన సామాజిక వర్గానికి చెందిన వాడైనా తనకు రాజకీయం మీద ఉన్న మక్కువతో కాంగ్రెస్ పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని మొదలుపెట్టి కాంగ్రెస్ పార్టీ కురువృద్ధులు కుందూరు జానా రెడ్డికి నమ్మిన బంటుగా ఉంటూ పార్టీలో తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకొని అంచలంచలుగా ఎదిగి ఈరోజు పార్టీ కోసం తను పడిన కష్టాన్ని అధిష్టానం గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగ కేతావత్ శంకర్ నాయక్ ను నిర్ణయించడంతో తన అభిమానులు ఎంతో సంతోషంలో మునిగిపోయారు. 2014 కెసిఆర్ నాయకత్వంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ మారాలని ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని పార్టీ అభివృద్ధికి పాటుపడడం అతని నిబద్ధతకు నిదర్శనం అని అతని సన్నిహితులు అంటున్నారు. శంకర్ నాయక్ ను మొదటి నుండి దగ్గరగా చూసినటువంటి తన అభిమానులు మాట్లాడుతూ రాజకీయంలోకి అడుగుపెట్టినప్పుడే తనలో ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకుని పోయే గుణం ఉండేదాని ఆపదలో ఎవరైనా అన్న అని అతని దగ్గరికి వస్తే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వారికి న్యాయం జరిగేటట్టు చూసేవారని అంటారు. శంకర్ నాయక్ 1997లో తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన అతను మొదటగ 1998లో దామచర్ల మండల అధ్యక్షునిగా ఎన్నిక అవ్వడం అతని తొలిమెట్టని. 2001లో స్థానిక సంస్థల ఎన్నికలలో మొదటిసారి దామచర్ల జెడ్పిటిసిగ గెలుపొంది 2006లో ఎంపీపీగా ఎన్నిక,మరల 2014లో దామరచర్ల జడ్పిటిసిగా గెలుపొందడం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగ,మిర్యాలగూడ టౌన్ అధ్యక్షుడుగ ఎన్నికవ్వడం అనూహ్యంగ నల్గొండ డిసిసి అధ్యక్షుడిగ అధిష్టానం నిర్ణయింహించారు. శంకర్ నాయక్ డిసిసి అధ్యక్షుడిగ ఉన్న సందర్భంలోనే హుజూర్నగర్,మునుగోడు ఉప ఎన్నిక రావడం తను పార్టీ గెలుపు కోసం పడిన శ్రమతో ఆనాడే అధిష్టానం దృష్టిలో పడడం జరిగింది. 2024 అసెంబ్లీ ఎన్నికలలో మిర్యాలగూడ నుండి జనరల్ సీట్ లో పోటీ చేయాలని తన సన్నిహితులు కోరిన కానీ అధిష్టాన నిర్ణయాన్ని ఏనాడు కూడా జమ దాటకుండా ఉండడంతో ఈరోజు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అధిష్టానం నిర్ణయించడం జరిగిందని అతని సన్నిహితులు అంటున్నారు

# ప్రధమ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి


**వ్యవస్థాపకులు రామగిరి సోమలింగం ఆచార్య, సోమలక్ష్మి**



**సీకే న్యూస్ మార్చి 11 మంగళవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**
ధర్మసాగర్ మండలంలోని రాయగూడెంలో నెలకొల్పిన శ్రీ సోమలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 13న జరుగు ప్రథమ బ్రహ్మోత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు విజయవంతం చేయాలని వ్యవస్థాపకులు రామగిరి సోమలింగం ఆచార్య, సోమలక్ష్మి దంపతులు తెలిపారు. మంగళవారం వారు తెలిపిన వివరాలు ప్రకారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని రాయగూడెంలో నెలకొల్పిన సోమ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 13 తారీకు గురువారం రోజున స్వామి పూజ రుద్రాభిషేకం పాలాభిషేకం జిల్లా అభిషేకం రుద్ర హెూమ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద దేవాలయంగా నిర్మాణం చేయడం జరిగిందని భక్తులు సహాయ సహకారాలు అందించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# సిపిఐ ఎం సానుభూతిపరుడు మృతి.

**మృతి చెందిన డప్పు కళాకారుడికి నివాళులు అర్పించిన సిపిఐఎం బృందం....**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**
భద్రాచలంలోని లంబాడీ కానీ ఏరియా లో ఉంటున్న ప్రముఖ డప్పు కళాకారుడు సిపిఎం సానుభూతి పరుడైన నారపొంగు కిషంధర్ అకాల మృతి చేం దగ సిపిఎం పార్టీ ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ భౌతికాయం పైన ఎర్రజెండాను కప్పి నివాళులర్పించింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ నారా పొంగు కిసింధర్ ప్రముఖ డప్పు కళాకారుడని భద్రాచలంలో ఈ కార్యక్రమం జరిగిన తన డబ్బు ద్వారా ప్రజలు ఆకట్టుకునే వాడని గుర్తు చేశారు. 2007లో జరిగిన పోలవరం పోరాటంలో పాల్గొన్నందుకు పోలీసులు పెట్టిన కేసులో సిపిఐ ఎం నాయకులతోపాటు 15 రోజులు పాటు వరంగల్ సెంటర్ జైల్లో జీవితం గడిపారని అన్నారు. సిపిఎం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వారని తెలిపారు. ఎక్కడ ఈ కార్యక్రమం జరిగిన తన డప్పు కళ్ళతో పార్టీ కార్యక్రమాలలో ప్రజలను ఆకర్షించే వాడని అన్నారు. అటువంటి కిసింధర్ మరణించడం చాలా బాధాకరమని కిషన్ మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు వై వి రామారావు మరియు కొనసా రవి గ్రామపంచాయతీ కార్మికులు కృష్ణ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అన్నం సేవా ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం.

**అన్నం పరబ్రహ్మ స్వరూపిణి**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** : చి.కడవెండి శ్రీ చక్రధర్ - చి.ల.సౌ.హాసిక ల వివాహ మహోత్సవం సందర్భంగా మంగళవారం రోజు డాక్టర్ అన్నం సేవా ఫౌండేషన్ అనాధల ఆశ్రమంలో ఉన్న 250 మందికి మూడు పూటలు ఉదయం , మధ్యాహ్నం , రాత్రి స్వయంగా ఇంటి దగ్గర వండి పెళ్లి భోజనం %ళి%విందు%రి% తెచ్చి అందరికీ స్వయంగా వడ్డించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్నం శ్రీనివాసరావు , శబరి , ప్రముఖ సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్ , అరుణకుమారి , నూనె.శశి కుమార్ , శ్రీమతి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు .

# ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలి .

- టీజీ,ఎస్,పి,ఎస్ సి, ప్రకటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఎమ్మార్పీఎస్.
- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ



**సి కె న్యూస్ మార్చి 11 మంగళవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా గ్రూప్ 1 , 2 , 3 హెచ్ డబ్ల్యు ఓ, ఎక్సటెన్షన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాల విడుదల చేస్తామన టీజీఎస్ పి ఎస్ సి ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ
ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోనీ మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలోజరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 3వ రోజుకు చేరుకున్నాయి
ఈ దీక్షలో ముఖ్యఅతిథిగా పాల్గొని దీక్షను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ మాట్లాడుతు ఎస్సీ వర్గీకరణ పైన ప్రభుత్వం నియమించిన గౌరవ జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక ఆధారంగా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను విడుదల చేస్తూ మాదిగలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 1 సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని అవసరమైతే ఇది వరకు ఇచ్చిన నియామకాల ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రత్యేకమైన ఆర్డినెన్సు తీసుకు వచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి ఇప్పుడు వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1 , 2 , 3 హెచ్ డబ్ల్యు ఓ , ఎక్సటెన్షన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాల విడుదల చెయ్యటం మాదిగలను మోసం చెయ్యటమేనని తెలిపారు. కనుక ఉద్యోగ నియమాకాలు వర్గీకరణ అమలు చేశాకే వర్గీకరణతో కూడిన ప్రభుత్వ నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి కూడా పునరలోచించుకోవాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని తన మాటలు నిలబెట్టుకోవాలని కోరారు.
దీక్షలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ ,ఎల్కుర్తి మాజీ సర్పంచ్ మాదాసి యాదగిరి ,ఎక్స్ ఎంపీటీసీ ధర్మసాగర్ జాలిగాపు సారయ్య, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు , కొలిపాక సుమన్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు , కొట్టే భాస్కర్, పులిపాక శ్రావణ్, నక్క ప్రవీణ్, గంగారపు బిక్షపతి, పోలమారు శౌరి, మాచర్ల బాబు, మారపాక విజయ్ కుమార్, నక్క శ్రీధర్ కె మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అనుకూల బడ్జెట్ ప్రవేశపెట్టాలి.



### ప్రధాన సమస్యలను సభ దృష్టికి తీసుకొస్తా.
### -ఎమ్మెల్యే కూనంనేని.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 11,**ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి వర్గాలకు మేలుచేసే బడ్జెట్టు ను ప్రవేశపెడుతుందని ఆశిస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్టును ప్రవేశ పెడుతున్న సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్థిక శాఖా మంత్రి మల్లుభట్టి విక్రమార్కకు వుమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు కొత్తగూడెం నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గానికి కావాల్సిన కేటాయింపుల పై ఇప్పటికే పలుమార్లు లేఖలు అందించామని తెలిపారు. సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టులు, సీతారామ ప్రాజెక్టు, సింగరేణి భూగర్భగనులు, కేటీపీఎస్ తదితర ప్రాజెక్టులకు ప్రోత్సహాన్ని అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంశాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం తన స్పష్టమైన అభిప్రాయాన్ని సమావేశాల్లో ప్రస్తావిస్తానని తెలిపారు.

# నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలి.

- మణుగూరు మునుగడకై మణుగూరు ఓసి గని విస్తరణకు అవాంతరాలు తొలగించాలి.
- ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో భూసేకరణ ప్రత్యేక అధికారిణి సుమకి వినతి పత్రం అందజేసిన నిర్వాసితులు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**మణుగూరు మనుగడకై కొత్త గనులకు అనుమతులు సాధించటం తో పాటు ఉన్న గనుల విస్తరణకై భూ సేకరణ కార్యక్రమం పిసా సభలు రెవెన్యూ శాఖకు సింగరేణి యాజమాన్యానికి ఒక సవాలుగా మారిన నేపథ్యంలో నిర్వాసితులుగా మారబోతున్న రైతుల మనోభావాలను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి రైతులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించి మణుగూరు ఓసి విస్తరణ అడ్డంకులు తొలగించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో రైతులు నిర్వాసితులు మంగళవారం తిర్లాపురం రైతు వేదికలో జరిగిన మణుగూరు ఓసి విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణ పీసా సభలో భూ సేకరణ ప్రత్యేక అధికారిణి సుమకి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ మణుగూరు లో సింగరేణి బొగ్గు గనులు ప్రారంభమై యాభై ఏళ్లు పూర్తయ్యాయని మణుగూరు అభివృద్ధిలో సింగరేణి పాత్ర మరువ లేనిదని ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మందికి జీవనోపాధిగా మారిన సింగరేణి సంస్థ కొత్త గనులు రాకపోవటం నడుస్తున్న గనులకు విస్తరణ సాధించడం లో అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో మణుగూరు మనుగడ మసకబారు తోందని ప్రభుత్వం స్పందించి సింగరేణి పూర్వ వైభవానికి కొత్త గనులకు అనుమతులు ఇప్పించాల ని ఉన్న గనులకు విస్తరణ అనుమంతులు సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అదేవిధంగా మణుగూరు ఓసి భూసేకరణ నేపధ్యంలో భూములు కోల్పోబోతున్న రైతులకు న్యాయం జరిగే విధంగా ఉభయ కుశలపరిగా జిల్లా కలెక్టర్ స్పందించి రైతులు డిమాండ్ చేస్తున్న ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని వారికి న్యాయం చేయాల్సిందిగా కోరు తున్నామన్నారు. మార్కెట్ రేటు పరిగణలోకి తీసుకొని మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలి పంట భూములకు ఎలాంటి షరతులు విధించకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలి, నిర్వాసితల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇప్పించే విషయమై రైతుల విజ్ఞప్తిని పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేయాలి.

నిర్వాసిత కుటుంబాలకు సింగరేణిలో ఉచిత వైద్యానికై మెడికల్ అటెండెన్స్ బుక్కులు ఇవ్వాలి, నిరంతరం మెడికల్ క్యాంపు నిర్వహించాలి, ఖాళీలలో మరియు రాబోతున్న కొత్త టెండర్లలో ఓబి కంపెనీలలో 80 శాతానికి తగ్గకుండా సింగరేణి భూ నిర్వాసితులకు భూములు కోల్పోబోతున్న వాళ్లకు, కోల్పోయిన వాళ్లకు కూడా కాంట్రాక్ట్ వర్కర్లుగా ఉపాధి కల్పించి న్యాయం చేయాలి ఉచిత మెడికల్ ఎం.వి.టి.సి శిక్షణ ఇప్పించాలి. సింగరేణి భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం రెవెన్యూ సంయుక్తంగా ఒక సెల్ ఏర్పాటు చేయాలి ,ఓసి గనులలో దుమ్ము ధూళి నివారణకు పూర్తిస్థాయిలో వాటర్ ట్యాంకర్లతో వాటర్ స్ప్రేయింగ్ చేయాలి పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటి వారిని సంరక్షించడంతోపాటు నిర్వాసిత గ్రామాలకు ప్రభావిత గ్రామాలలో పచ్చదనం పెంపొందించుటకు ఏరియా సింగరేణి యాజమాన్యం ఇంకా మెరుగైన చర్యలు మొక్కల పంపకం చేపట్టాలి ,యువకులకు వోల్వో మోటార్ వెహికల్ డ్రైవింగ్ ఇతర వృత్తి విద్య శిక్షణలకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టాలి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా తిర్లాపురం బెస్తగూడెం, పెద్దపల్లి, రామానుజవరం తో పాటు ఇతరప్రభావిత నిర్వాసిత గ్రామాలలో అంతర్గత రోడ్లు త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం చర్యలు చేపట్టాలి తగు సి ఎస్ ఆర్ నిధులు కేటాయించాలి.ఈ విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా మెరుగైన ప్యాకేజీ ప్రకటించే విధంగా, మణుగూరు ఓసి విస్తరణకు అడ్డంకులు తొలిగేవిధంగా తగు చర్యలు చేపట్టాలని రైతుల తరపున ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఓబీ వర్కర్స్ యూనియన్ నాయకులు పెనుగొండ నాగార్జున, నిర్వాసితులు రామ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పై తాతా మధు చేసిన అహంకార పూర్తి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.

- టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ కనుబుద్ధి దేవా.
- ఊడిగం చేయాలనుకుంటే ధొరగడీలలో చేసుకోవాలి తప్ప ప్రజాస్వామ్యంలో కుదరదంటూ హెచ్చరిక.
- కాంగ్రెస్ పార్టీ జోలికివస్తే చర్యకు ప్రతిచర్య ఉంటుందంటూ వ్యాఖ్య.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**తెలంగాణ రాష్ట్ర దళిత ఉప ముఖ్యమంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు భట్టి విక్రమార్కని అసభ్యపదజాలం వాడుతూ సిగ్గు లజ్జ ఉందా అనేలా అహంపూరిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు మాటలు వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ కారు పార్టీనేనని, భూకుంభకోణాలు, పథకాల పేరిట వందలకోట్ల దోపిడీ, వ్యవసాయక్షేత్రాలు, ఫార్మహౌజ్ నిర్మాణాలు, విదేశాల్లో విల్లాలు- ఖరీదైన బంగ్లాలు, లిక్కర్ వ్యాపారాలు, కార్ రేస్లు గొర్రెలు కుంభకోణాలు దగ్గర నుంచి కాళేశ్వరం దాకా కమీషన్లు. తీసుకొని కూలిపోయే ప్రాజెక్టులు కట్టిన ఘనత మీ దొరల పాలనకే చెందుతుందని, దొరలరాజ్యం పై మమకారం ఉంటే సాగిలపడి పొర్లుదండాలు పెట్టాలి గాని, రూపాయి రూపాయి పోగేసి ప్రజాసంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అందిస్తున్న ప్రజా ప్రభుత్వంలోని నాయకులపై ఇష్టానుసారంగా నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యంలో సరికాదని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యం లేక బిజెపితో చీకటి ఒప్పందం పెట్టుకుని బిజెపికి ఊడిగం చేసిన చరిత్ర మీదని, ఆఖరికి మీ పాలనలో గ్రామ సర్పంచులే ఆత్మహత్యలు చేసుకున్న నీచాతినీచమైన రోజులు ప్రజలు మరవ లేదని, మీరు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత తమరికి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న భట్టి విక్రమార్క ఎంతో బాధ్యతతో అహర్నిశలు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న విధానాలను చూసి ఓర్చుకోలేకనే అవాకులుచెవాకులు పేలుతున్నావని, నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం ప్రజానీకం మరియు కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని రెట్టింపు సత్కారాలు చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రోడ్డు కొలతలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దు.

- ఈ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**రోడ్డు కొలతలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, ఇతర దుకాణాలు వెంటనే తొలగించాలని ఈ.బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో దుకాణదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. రోడ్డుకిరువైపులా డ్రైనేజీ వరకు ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. దుకాణదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బొగ్గు, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో పరస్పర సహకారం.

ఎన్ ఎం డీ సీ, సింగరేణి నిర్ణయం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**బొగ్గు రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి దేశ అవసరాల దృష్ట్యా క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లోకి అడుగు పెట్టాలని కృత నిశ్చయంతో ఉందని, ఈ నేపథ్యంలో గత 60 ఏళ్లుగా ఖనిజాల ఉత్పత్తిలో అంతర్జాతీయ అనుభవం ఉన్న జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ ( ఎన్ ఎం డీ సీ) తో కలిసి నడిచేందుకు సంసిద్ధంగా ఉన్నామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సింగరేణి డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి ఎన్ ఎం డీ సీ సీఎండీ శ్రీ అమితావ ముఖర్జీ మరియు ఆ సంస్థ డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విదేశాల్లో క్రిటికల్ మినరల్స్, ఇతర ఖనిజాల మైనింగ్ లో అపార అనుభవం ఉన్న ఎన్ ఎం డీ సీ సహకారం తమకు ఎంతగానో దోహదపడుతుందని సీఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయ పడ్డారు. క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో మేథో విజ్ఞానాన్ని పంచుకునేందుకు ఐఐటీ- హైదరాబాద్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సాంకేతికత, మానవ వనరులపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలను వివరించారు.

ఎన్ ఎం డీ సీ సీఎండీ అమితావ ముఖర్జీ మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలు తీర్చడంలో సింగరేణి, ఖనిజ వనరులను జాతికి అందించేందుకు ఎన్ ఎం డీ సీలు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి సహకరించేందుకు ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామన్నారు. రానున్న రోజుల్లో తాము చేపట్టబోయే ప్రాజెక్టుల్లో సింగరేణి ని సహ భాగస్వామిగా చేసుకునే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. అలాగే జార?ండ్ లో తమకు దక్కిన బొగ్గు బ్లాక్ లోనూ అవసరమైతే సింగరేణి సహకారం తీసుకుంటామన్నారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు.ఈ సమావేశంలో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్లు విశ్వనాథ సురేశ్ (కమర్షియల్), వినయ్ కుమార్ (టెక్నికల్) , జయ్ దీప్ దాస్ గుప్తా (ప్రొడక్షన్) ప్రియదర్శిని గద్దం (పర్సనల్), సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్య నారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ (కో ల్ మూమెంట్) ఎస్డీ ఎం సుభానీ, జీఎం(ఫైనాన్స్) సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ఔదార్యం చాటుకున్న కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్..





- గొల్లగూడెంలో బాధిత కుటుంబాలకు 30వేల ఆర్థిక సాయం..
- గ్రామస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటా..

**తల్లాడ మర్చి 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** గ్రామంలో అట్టడుగు వర్గాల వారికి, అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేత నారపోగు వెంకట్ మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మంగళవారం తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు మాజీ సర్పంచ్ వెంకట్ 30 వేల ఆర్థిక సాయం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వంకాయల పుల్లయ్యకు 10వేలు, పగిడిపల్లి చిన్న జేమ్స్ 10వేలు, గొల్లమందల ఏసోబు మనవడుకు 5వేలు, ఇస్నపల్లి బుక్కయ్యకు 5వేలు చొప్పున అందించారు. గ్రామస్తులందరితో కలిసి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ బాగోగులు తెలుసుకొని వారికి ఆర్థిక సాయం అందించారు. గ్రామం మాజీ సర్పంచిగా గ్రామస్తులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. తాను హైదరాబాదులో ఉంటున్నప్పటికీ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల వారిని ఆదుకుంటున్నట్లు తెలిపారు. నగదును అందించిన వెంకట్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం



**సికే న్యూస్ మార్చి 11 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్ :** ధర్మసాగర్ మండలంలోని క్యాతంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులు గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గా సి. హెచ్. అశ్విని, యం. రక్షిత పాఠశాలల ప్రధానచార్యులు గా కే. సంతోష్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా కే. అనుపాల్ పాటశాల పిఇటిగా, కే. ధనవంశి మొదలైన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆద్యక్షులుగాపాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ రమేష్ ధర్మసాగర్ మండల విద్యాశాఖాధికారి డాక్టర్ బి. రాంధన్ ముఖ్య అతిథిగా, ప్రత్యేక ఆహ్వానితులుగా పెద్ద పెండ్యాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బి. రాజేందర్ , కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ మల్లారెడ్డి .తాటికాయల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి . జానకి పురం ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి .కేశవనగర్ ప్రధానోపాధ్యాయులు హిమబిందు క్యాతంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు.. ఆత్మకూరి రామకృష్ణ, బి. కిషన్, ఇన్నారెడ్డి, కేశవరెడ్డి, మాధవి, సంపత్. సి ఆర్పి రణూపా,, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాల సామాజిక వర్గానికి దక్కిన గౌరవం.

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిలకు కందుల నారాయణ ధన్యవాదాలు.



**తల్లాడ మర్చి 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మాలల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా సెక్రెటరీ కందుల నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు జరగనున్న ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రం నుండి మాల సామాజిక వర్గానికి చెందిన అద్దంకి దయాకర్ కు సీటు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆంధ్ర రాష్ట్రం నుంచి మాల సామాజిక వర్గానికి చెందిన కావలి గ్రీష్మ కు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించిన అందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాలల మీద గౌరవం, నమ్మకంతో అవకాశం కల్పించారని రానున్న కాలంలో మాలలకు మరింత గౌరవం దక్కాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## తల్లాడ సప్తగిరి వెంచర్ లో ఫ్లాట్ బుక్ చేసుకున్న దగ్గుల నాగిరెడ్డి..



**తల్లాడ మర్చి 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడలోని కొత్తగూడెం రోడ్ లో ఉన్న శ్రీ సప్తగిరి హైవే సిటీ వెంచర్ లో తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి గారు ఫ్లాట్ బుక్ చేసుకున్నారు. హైవే సిటీ డైరెక్టర్ ఇప్ప శ్రీనివాసరావు గారి చేతుల మీదగా ఆయన పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ తల్లాడలో వెంచర్ అద్భుతంగా ఉందన్నారు. రోడ్లు, పూల మొక్కలు, విద్యుత్తు లైట్లు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన భూమి వెంచర్ లో తాను స్లాట్ బుక్ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ఖమ్మం కు చెందిన ఓ ప్రముఖ స్కూల్ కూడా వచ్చే అవకాశం ఉందని, ఈ ప్రాంత ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం కృష్ణయ్య, బోనాసి శ్రీనివాసరావు, రావుల గోపి గౌడ్, రఘు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.



- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి ఘన స్వాగతం పలికిన సుభాష్ నగర్ కాలనీ ప్రజలు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,**భద్రాచలం మండలం సుభాష్ నగర్ కాలనీ గ్లో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల్లో జడి బాబురావు. గాజు బోయిన ధనలక్ష్మి, షేక్ ఫాతిమాసొంత స్థానాలలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తేల్లం వెంకట్రావు భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకటరావు. ఈ యొక్క కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం కల్పించిన ఎల్. ఆర్. ఎస్ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి.



జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 11,మార్చి 31 నాటికి భూ క్రమబద్ధీకరణ చేసుకునేందు కు ప్రభుత్వం కల్పించిన ఎల్. ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఎల్.ఆర్. ఎస్ పై అవగాహన కల్పించేందుకు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. 2020 తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు జిల్లాలో 5488 మంది ఎల్. ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, కానీ ఇప్పుడు క్రమ బద్ధీకరణ చేసుకునేందుకు కేవలం 400 మంది మాత్రమే ముందుకు వచ్చి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల ద్వారా నోటీస్ లు జారీ చేసినప్పటి కీ ఫోన్ నెంబర్లలో తేడాలు, చిరునామాల్లో తేడాలు ఉండటం వల్ల అవి ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారికి చేరడం లేదన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో 2112 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ఆయన తెలిపారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్. ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లారు యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళు తుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్. ఆర్. ఎస్. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదే విధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు.

బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ లు ప్లాటు యజమానుల తో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు.

ఈ సమావేశంలో సబ్ రిజిస్టర్ వేణుమాధవ్, కొత్తగూడెం, పాల్వంచ టౌన్ ప్లానింగ్ ఇంజినీర్ లు, బిల్డర్లు లేఔట్ ప్లానర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారం

- హర్షం వ్యక్తం చేస్తున్న తుర్కగూడెం ప్రజలు.
- అవసరమైనచోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు
- సిసి రోడ్లు, తాగునీటి సమస్య పరిష్కారం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రుణపడి ఉంటాం: కన్నేబోయిన నరేష్ యాదవ్



సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి, మార్చి 11:
అనేక దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుర్కగూడెం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అబివృద్ధి పథంలో దూసుకుపోతుంది. ఖమ్మం జిల్లా కుసుమంచి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న తుర్కగూడెం దశాబ్దాల కాలంగా అభివృద్ధికి మాత్రం మైళ్లదూరంలో ఉండగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా పాలనలో స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చోరవతో గ్రామంలో సిసి రోడ్లు, తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నేబోయిన నరేష్ యాదవ్ గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రికి, కూసుమంచి క్యాంపు ఇంచార్జి దృష్టికి తీసుకుపోవడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి సంబంధిత అధికారులకు సమస్యలను తెలియజేయడం, స్థానిక నాయకుడు కన్నబోయిన నరేష్ యాదవ్ సహకారంతో కావలసిన ఏర్పాట్లు చేయడంతో తుర్కగూడెంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు, తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభించింది. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అనతి కాలంలోనే గ్రామంలో ఉన్న సమస్యలను ఒకటొకటిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పనిచేస్తున్న స్థానిక నాయకుడు కన్నెబోయిన నరేష్ యాదవ్ ను గ్రామ ప్రజలు అభినందిస్తూ, సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## దేవాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించాలని ఈవో కి వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



వేములపల్లి సీకే న్యూస్ మర్చి11:బీజేపీ వేములపల్లి మండలపార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో మంగళవారం ఆమనగల్ గ్రామంలోని పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం ఈవో ధనుంజయకు ఆలయం వద్ద వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ సూర్యాపేట కిసాన్ మోర్చా జిల్లా ఇంచార్జ్ చల్లమల్ల సీతారాం రెడ్డి మాట్లాడుతూ ఎన్నో వేల చరిత్ర కలిగిన శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర దేవాలయం ప్రాంగణంలో గత రెండు రోజుల క్రితం ఏర్పాటు చేసిన ఎయిర్ బెలూన్ ఫ్లెక్సీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి కూడా కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నారని ఇలా ఎప్పుడు కూడా దేవాలయం గుట్టపై అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీలు పెట్టలేదని దేవాలయం ప్రాముఖ్యత తగ్గే విధంగా రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదు అని దేవాలయం చరిత్ర ప్రాముఖ్యత చాటి చెప్పే ఫ్లెక్సీలు బోర్డులు దేవాలయం గుట్టపై ఏర్పాటు చేయాలని ఆలయ గోపురం కంటే ఎత్తులో ఎలా ఉంచుతారని కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మికతను భక్తిని ప్రశాంతతను విధంగా ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ కార్యదర్శి పెదమాం ప్రసాద్, అమనగల్ గ్రామ బిజెపి అధ్యక్షులు చింతకాయల సైదులు, గ్రామ నాయకులు పురుషోత్తమ్, మహేష్, శివశంకర్, లింగయ్య పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్ల పరిష్కారం కై ధర్నాలో పాల్గొనాలి

ఒంగోలు మార్చి 11 సి కే న్యూస్గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని,జీతాల బకాయిలు విడుదల చేయాలని కోరుతూ మార్చి 17న విజయవాడలో జరిగే మహాధర్నాలో కార్మికులందరూ పాల్గొనాలని ఎపి గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ %డ%వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లానాయకులు యం. రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఒంగోలులో సిఐటియు జిల్లాఆఫీసులో ఎ.ఇశ్రాయెల్ అధ్యక్షతన గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లాసమావేశం జరిగింది. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు 551,132,142,680 జీ. ఓ. లు ఇచ్చినప్పటికి ప్రభుత్వాలు అమలుపట్ల నిర్లక్ష్యం ఫలితంగా కార్మికులకు ఉద్యోగబద్రత లేదన్నారు.పి. యఫ్., ఇ. యస్. ఐ., సెలవులు, గుర్తింపుకార్డులు ఇవ్వటంలేదన్నారు. పనిచేస్తూ ప్రమాదాలకు గురైనా వైద్యసదుపాయం అందటంలేదన్నారు.పారిశుధ్యకార్మికులు మరణిస్తే మట్టిఖర్చులకు నోచుకోవటంలేదన్నారు. ప్రమాదాలలో మరణించినా ప్రమాధబీమా లేక కార్మికకుటుంబాలు వీధులపాలు అవుతున్నాయన్నారు.పారిశుధ్యకార్మికుల వేతనాలను ప్రభుత్వమే నేరుగా చెల్లించాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికులకు అతి తక్కువగా 6వేల నుండి 12వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారన్నారు. ఈవేతనాలు 5 నెలల నుండి 23నెలలు బకాయిలు ఉంటే ఏలా బ్రతకాలని అన్నారు.ఈ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందన్నారు. తక్షణమే గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వేతనాల పెంపుదల, బకాయిలకు అవసరమైన నిధులుకేటాయించాలని జరిగే మహాధర్నా జయప్రదంచేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామపంచాయితీ యూనియన్ నాయకులు ఆర్.ప్రకాశం,యన్.ఎలీషాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు.





ఎం.ఆర్.పి.ఎస్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేశాకే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అంబేద్కర్ సెంటర్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు బొక్క వినేష్ మాదిగ అధ్యక్షతన నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు.

నిరహర దీక్షను కార్యక్రమాన్ని దీక్షను మాజీ ఎంఎస్ఎఫ్ నాయకులు నల్లకట్ల శివ మాదిగ రిపోర్టర్ శివ పూలమాలవేసి ప్రారంభించారు

వేల్పుల సూర్య వాణి మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షురాలు తెల్లం సమ్మక్క ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ముఖ్య అతిథిగా హాజరై

మాట్లాడుతూ తెలంగాణ లో మాదిగల మాదిగ ఉప కులాల సామాజిక కుల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుండి అలు పెరుగని పోరాటాలు చేయడం జరుగుతుందని, అందులో భాగమే ఎస్సీ వర్గీకరణ పోరాటమని అన్నారు. ఆగస్టు1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేసి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి పూర్తి స్థాయిలో అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల మాదిగ ఉపకులాలు ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడం వల్ల మాదిగ మాదిగ ఉప కులాలకు అన్యాయం జరుగుతుందన్నారు. మాలలకు తలొగ్గి సుప్రీంకోర్టు తీర్పును నీరు కార్చడం వల్ల మాదిగలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. కమిటీల, కమిషన్ల పేర్లతో వర్గీకరణ బిల్లును కాలయాపన చేయడం సరి కాదని అన్నారు. నిండు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పు కట్టుబడి ఉద్యోగ నియామకాలు చేపడతామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి నేడు ఆచరణలో అమలు చేయకపోవడం విడ్డూరమని అన్నారు. రాష్ట్రంలో జరగబోయే ఉద్యోగ నియామకాలను ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేసిన తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 అదే విధంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తదితర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. 12వ తేదీన బుధవారం నుండి ప్రారంభమయ్యే తెలంగాణ శాసనసభ సమావేశాల్లో తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెడతామని హెచ్చరించారు. ఈ దీక్షను 1వ రోజు ఆవులూరు సత్యనారాయణ మాదిగ స్థానిక భద్రాచలం అడ్వాకేట్ నిమ్మరసం ఇచ్చి విరమించినారు.

ఈ కార్యక్రమం ఎం ఆర్ పి ఎస్ మహిళా మండలా అధ్యక్షురాలు గుండే సుహాసిని మాదిగ మహిళా మండలా ఉపాధ్యక్షురాలు తిప్పనపల్లి సమాత మాదిగ వి హెచ్ పి ఎస్ మిట్టపెల్లి నరేందర్ ఎం ఆర్ పి ఎస్ మాదిగ సీనియర్ నాయకులు బొక్కా రాంబాబు మాదిగ కనుకు శ్రీనివాస్ మాదిగ తోకల దుర్గప్రసద్ మాదిగ బొక్కా పున్నయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కళాశాలలో విద్యార్థి అనుమానస్పమృతి

**ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్**

సి కే న్యూస్ షాద్ నగర్: మార్చ్ 11 :నందిగామ మండల పరిధిలోని సింబయాసిస్ ఇంటర్నేషనల్ కళాశాలలో ఢిల్లీకి చెందిన షేక్ బిగ్ బాస్ లా మూడో సంవత్సరం విద్యార్థి అనుమానాస్పదస్థితిలో బాత్రూంలో మృతిచెందడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆశించి లక్షల రూపాయలు వెచ్చించి కార్పొరేట్ విద్యాసంస్థలలో చేర్పిస్తే... చివరకు ఇలా మృతిచెందడం తల్లిదండ్రులను తీవ్ర నిరాశకు గురిచేసిందని బాధిత కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి.ఈ ఘటనపై ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పందిస్తూ, విద్యార్థి మృతికి గల అసలు కారణాలను వెలికితీసేలా సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వంటి అనుచిత అలవాట్లే విద్యార్థి మృతికి కారణమై ఉండొచ్చని పలు ఆరోపణలు విన్నవించామని, ఈ అంశంపై పోలీసులు పర్యవేక్షణ పెంచాలని ఆకాష్ నాయక్ కోరారు.విద్యార్థి మృతిపై న్యాయం జరిగే వరకు నిరసన చేపట్టేలా మేము సిద్ధంగా ఉన్నామని ఆకాష్ నాయక్ హెచ్చరించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కాలేజీ యాజమాన్యం విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. విద్యార్థి కుటుంబానికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అరుణ్, రాజేష్, రాహుల్, ప్రకాష్, తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



## గంగాధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 11,
సీనియర్ అడ్వకేట్, పాల్వంచ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయితా గంగాధర్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.
మంగళవారం పాల్వంచ మండల పరిధి లక్ష్మీదేవిపల్లి లోని గంగాధర్ నివాసంలో ఆయనను కొత్వాల శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, అజ్మీర రమేష్, గంధం సతీష్, రాపోలు ఆనంద్, హరి, బండి ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి ఆస్కారం లేకుండా రెండవ వ వార్డును అభివృద్ధి పదంలో ముందుంచిన కౌన్సిలర్

- రెండవ వార్డ్ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులుకు కృతజ్ఞత సభ
- ఐదు సంవత్సరాలు మున్సిపల్ కౌన్సిలర్ గా అభివృద్ధికి నిర్విరామంగ కృషి చేసి అభివృద్ధిలో ముందుంచిన చెట్ల పావని నరసింహులకు రెండవ వార్డు కాలనీ వాసుల అభినందనలు



సి కే న్యూస్ షాద్ నగర్: ఫిబ్రవరి 11: షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు గార్లకు రెండో వార్డు లోని ఆఫీసర్స్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, భాగ్యనగర్ కాలనీ, నోబుల్ పార్క్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించి ఘనంగా సన్మానం జరిగింది. కాలనీవాసులు మాట్లాడుతూ... ఈ ఐదు సంవత్సరాలు అందరికీ అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేసిన కౌన్సిలర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చేసిన అభివృద్ధిని గుర్తు చేయడం మా విధి వార్డుకు ఎన్నో అభివృద్ధి పనులు చేశాడు.ముఖ్యంగా కరోనా టైములో ప్రతి ఒక్కరికి ఏ అవసరంవచ్చిన ముందు ఉంటూ మనోధైర్యం నింపారు, ఎలాంటి అవినీతి ఆస్కారం లేకుండా రెండో వార్డులోని ప్రతి గల్లీలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని. కాలనీలో ఎక్కడ నీటి సమస్య రాకుండా సొంత నిధులతో ట్యాంకర్ ను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి నీటిని అందించాడని అన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ లో భాగంగా ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఏర్పాటు చేసి మంచినీటిని అందజేసిన ఘనత కౌన్సిలర్ ది అని కొనియాడారు. ఈ పనులన్నీ ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మానం చేయడం జరిగింది..

# విప్లవ కమ్యూనిస్టు యోధుడు ప్రతిఘటన పోరాట సారధి

- కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న)
- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ
- తెలంగాణ రాష్ట్ర కమిటీ
- కామ్రేడ్ పిపి, కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ప్రతిఘటన పోరాట యోధుడు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ మార్చి 11న( మంగళవారం) కామ్రేడ్ ఆవునూరి మధు అధ్యక్షతన భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించారు.ముందుగా ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రజా ప్రదర్శన వైరా రోడ్డుమీదుగా పాత బస్టాండ్, రిక్కబజార్ హై స్కూల్ గ్రౌండ్ మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రంకు చేరుకున్నది.ప్రజా ప్రదర్శన అగ్రభాగాన సిపిఐ(ఎంఎల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ గారు, తెలంగాణ అధికార ప్రతినిధి ఎస్ వెంకటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ అధ్యక్షులు వి కోటేశ్వరావు, ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్, గౌని ఐలయ్య, బండార ఐలయ్య, పి ఓ డబ్ల్యు ఝాన్సీ, మంగ తదితరులు నాయకత్వం వహించారు.

అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన సభలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూ సూక్ష్మస్థాయిలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కి చెందినవాడు. అలాంటి విప్లవకారుడి వర్ధంతి సభ జరిపి హక్కు మా పార్టీకి తప్ప మరెవరికి లేదనడం, అనవసర చర్చ చేయడం మాస్ లైన్ పార్టీకి తగదని హితవు చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పుడే విప్లవోద్యమంలో ఆకర్షింపబడిన కామ్రేడ్ రవన్న ప్రతిఘటన పోరాట పంధాని విశ్వసించి అమలు జరిపాడు. ఆచరణలో సరైన గుణపాఠాలు తీసుకుంటూ గోదావరిలోయ ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడమే కాదు, రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. కామ్రేడ్ రవన్న మరణించిన ఆరు సంవత్సరాల తర్వాత ఏర్పడిన మస్ లైన్ వారికి రాష్ట్ర కార్యదర్శి ఎలా అవుతారని ప్రశ్నించారు. రాజకీయాలలో రాజకీయ విలువలు, నైతిక విలువలు, సంస్థ గత విలువలు నిర్మాణ విలువలు ఉంటాయని కూడా తెలియని విధంగా మాట్లాడటం మాస్ లైన్ కే చెల్లింది. 1980 నుండి రవన్న కొన్ని విధానపరమైన తీవ్ర భేదాభిప్రాయాలు ఉన్నాయని, రాజకీయ వారసత్వాన్ని మేమే కొనసాగిస్తున్నామని మాస్ లైన్ వక్రీకరణకు, అబద్దాలకు అసత్యలకు దుర్మార్గానికి వడికట్టడం ఏ ప్రయోజనం కోసం అని ప్రశ్నించారు. గత విషయాలు బయటపెట్టి తమ సంకుచితత్వాన్ని బయటపెట్టుకున్నారని, ఇటీవల ఎన్నికలలో తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలకు రాజకీయ ప్రతినిధులుగా, రాజ్య ప్రతినిధులుగా అనుభవించడం కాంగ్రెస్కు ఓట్లు వేయించడం వీరి విధానానికి కామ్రేడ్ రవన్న ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే వారు కాదని వారు అన్నారు. వీరిని షరతులతో కూడిన మద్దతు కాదు, విమర్శనాత్మక మద్దతూ కాదు. ఇలాంటి మాస్ లైన్ మా పార్టీపై మా నాయకత్వంపై బురద జల్లే ప్రయత్నాలను ఇకనైనా కట్టి పెట్టాలన్నారు. నేటికి రాజకీయ ప్రాముఖ్యత ఆచరణ చేసేందుకు నాయకత్వం శ్రేణులు ముందుకు సాగాలన్నారు.సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ అధికార ప్రతినిధి కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సభలో చాలామందికి కామ్రేడ్ రవన్నకు తెలిసిన వారే ఉన్నారని, నేటి ప్రపంచవ్యాప్తంగా మితవాద శక్తులు తీవ్రవాదం శక్తులు అధికారం చేపడుతున్నాయని, ట్రంపు మరోసారి అధ్యక్షులు ఎన్నికైన తర్వాత పరిణామాలు శరవేగంగా మారుతున్న స్థితిలో శ్రామిక వర్గం పైన, కార్మిక వర్గం పైన తీవ్రతరమవుతున్నాయి. దేశంలోని ఆదివాసీల పైన యుద్ధం సాగిస్తుంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసీలు పోరాడుతున్నారు. నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్రం ప్రభుత్వం ప్రకటిస్తుంది. మధ్య భారతంలో వైమానిక దాడులు చేస్తున్నారు. ప్రజలను సంఘటిత పరుస్తూ సమరశీలశక్తుల ఉద్యమాలను, ప్రజల హక్కులు కాపాడుకోవడానికి సమరశీల శక్తులను ఐక్యత నేటి అవసరం అన్నారు.ఈ సభలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి కోటేశ్వరరావు, అరుణోదయ నాగన్న, గౌని ఐలయ్య, డేవిడ్ కుమార్ ,బండారు ఐలయ్య, విప్లవ కుమార్, గౌని నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, కోలా లక్ష్మీనారాయణ, జజ్జుర్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మహిళలు డబ్బు అనే భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను విస్తరించుకోవాలి
- అనుకొని అతిధి గా గ్రామ మహిళ సమైఖ్య సమావేశానికి కలెక్టర్ హాజరు.. హర్షం వ్యక్తం చేసిన గ్రూపు సభ్యులు
- కేజి. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మార్చి -11:**అధునిక ప్రపంచంలో పోటీతత్వం పెంచుకుంటూ మహిళల జీవితాలలో స్పష్టమైన మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడుతున్నాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమైఖ్య సభ్యులకు సూచించారు.

మంగళవారం కలెక్టర్, వైరా మండలం పర్యటనలో వుండగా, కేజీ. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశం జరుగుతుందని తెలుసుకున్న కలెక్టర్ అనుకొని అతిధిగా సమావేశానికి హాజరయ్యారు. 23 మంది సంఘ సభ్యులున్న చిన్న సమావేశానికి కలెక్టర్ రావడంతో సమాఖ్య సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గ్రామం పరిస్థితి, అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామ కార్యదర్శి, అధికారుల పనితీరు, పర్యవేక్షణ, అంగన్వాడి కేంద్రం, త్రాగునీరు సరఫరా తదితర వివిధ అంశాలపై మహిళలతో వారి మధ్య కూర్చొని కలెక్టర్ చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పేదరికం అంటే డబ్బు లేకపోవడం కాదని, ఉన్న డబ్బును సరైన మార్గంలో ఉపయోగించుకొని మరింత అర్థికంగా ఎదగడం ముఖ్యమని తెలిపారు. మహిళలకు ఆర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే అన్ని రంగాలలో అభివద్ధికి బాటలు పడుతాయని వివరించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు పురోగతి సాధించి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, డబ్బు పై భయం పోవాలని, రకాల సందేహాలు, సమస్యలు ఉంటాయని వాటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు.

మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే భావన ఉండవద్దని, చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక సందర్భాలు మన ముందు సాక్ష్యంగా ఉన్నాయని గుర్తు చేశారు.

మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళలతో తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు మాల్స్ కు దీటుగా ఖమ్మం నగరంలో వైరా రోడ్ నందు ఖమ్మం మహిళా మార్ట్ ను ఆకర్షణీయంగా, అధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళ సహాయక సంఘాలు, చిరు వ్యాపారులకు తోడుగా ఉంటూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్రాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే సూచనలు, అనుభవాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తుమని అన్నారు. మహిళలు వ్యాపార నిర్వహణ లో పంచసూత్రాలను పాటిస్తూ ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీకు, మేము ప్రభుత్వం, అధికారులు అండగా ఉంటూ, కావల్సిన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత అభివృద్ధికి కేంద్రం చేపట్టిన చర్యలేంటి..?

- డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సాహక వివరాలేంటి?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**సి కె న్యూస్ ప్రతినిధి**


ఖమ్మ: వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత అభివృద్ధికి కేంద్రం చేపట్టిన చర్యలేంటి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళవారం ప్రశ్నించారు. డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సాహక వివరాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే) అభివృద్ధి చేయడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటని అడిగారు. దీనికి కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి భగీరధ్ చౌదరి సమాధానమిచ్చారు.

భారత వ్యవసాయ పరిశోధన మండలి, డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ (%ణూడఖీఔ) ×జూ=% ద్వారా వాతావరణాన్ని తట్టుకోగల వ్యవసాయ సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి మరియు అవుట్-స్కేలింగ్ చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునే పంట రకాలను అభివృద్ధి చేయడం, మారుతున్న వాతావరణానికి అనుగుణంగా సుస్థిర వ్యవసాయం కోసం జాతీయ మిషన్ (%చీమీూా%)ని అమలు చేస్తుంది.ప్రధాన మంత్రి-రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద క్రాప్ డైవర్సిఫికేషన్ ప్రోగ్రాం, పంజాబ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ పంటల విధానానికి చర్యలు చేపడుతున్నాం.పొగాకు పండించే రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో విస్తరించబడింది.మొత్తం 731 కృషి విజ్ఞాన కేంద్రా (కెవికె) లలో అనేక కార్యకలాపాలు చేపట్టబడ్డాయి. %చీ×జ=ూ% ద్వారా అనేక రాష్ట్రాలు మరియు 5 కేంద్ర పాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న %ఖఎఖ%ల ద్వారా ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయబడ్డాయి. సకాలంలో వ్యవసాయ కార్యకలాపాలను చేపట్టడంలో, గ్రామ వాతావరణ ప్రమాద నిర్వహణ కమిటీలు, విత్తన మరియు పశుగ్రాసం బ్యాంకులు మరియు అనుకూల నియామక కేంద్రాలు వంటి గ్రామ స్థాయి సంస్థలను కూడా కలిగి ఉన్నాయి..



# స్వచ్ఛ "ఖమ్మం" మంత్రి "తుమ్మల"యజ్ఞం

- తుమ్మల సంకల్పం దిశగా అడుగులు
- ఖమ్మం నగరపాలకానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ
- రూ.249 కోట్లతో అండర్ డ్రైనేజ్ కి శ్రీకారం
- దశాబ్దాల సమస్యలకు పరిష్కారం
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణం
- ఆకర్షణీయంగా రూపాంతరం చెందనున్న ఖమ్మం నగరం
- మంత్రి తుమ్మల చేతుల మీదుగా శంకుస్థాపన




**సి కె న్యూస్ ప్రతినిధి:**స్వచ్ఛ ఖమ్మం యజ్ఞం దిశగా వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అడుగులు వేస్తున్నారు. ఆకర్షణీయమైన , మురుగునీరు దుర్వాసన దోమల బెడద తదితర సమస్యలకు చెక్ పెట్టేలా ఖమ్మం నగరపాలక సంస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఖమ్మం నగరంలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆలోచన తడువుగా అమలకు పూనుకున్నారు. తన సంకల్పానికి కేంద్రం అమృత్ పథకం కింద నిధులు మంజూరు చేసింది. ప్రజలకు మురుగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలకుపూనుకున్నారు. ఖమ్మం నగర రూపురేఖలు మారేలా అపార అనుభవం ముందుచూపు కలిగిన మంత్రి తుమ్మల సమస్యలు లేని సుందర ఖమ్మం కోసం ప్రణాళికలు చేశారు. మహా అద్భుత ఘట్టానికి ఖమ్మం నగరపాలకంలో సాయంత్రం ఐదు గంటలకు శంకుస్థాపన కార్యక్రమానికి ముహూర్తం నిర్ణయించారు.

**ఖమ్మం గుమ్మం అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా..**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు ఖమ్మం నగరంలోని 10వ డివిజన్లో అమృత్ పథకం కింద రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకం లో బాగంగా 9.6 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్ లైన్ (ఊర చెరువు నుండి దంసలాపురం చెరువు వరకు), డ్రైనేజీ వ్యవస్థకు రూపకల్పన చేశారు. ఈ మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్ లైన్ లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రంకు తరలించుట, దంశలాపురం నందు 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం మరియు పుట్టకోట నందు 9.5 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. అలాగే రూ.1200 కోట్లతో ఖమ్మం నగర సమగ్ర భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణం కోసం మరియు 250 కోట్లతో వరద నీటి నివారణ డ్రైన్ లు డిపిఆర్లను ప్రభుత్వానికి అందించినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ ద్వారా ఖమ్మం నగరపాలకంలో 17 డివిజన్లకు లబ్ధి చేకూరనుంది.

**వరదలు....మురుగునీటికి చెక్....**

ఖమ్మం నగరంలో నగరంలో ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని భయం భయంగా గడిపారు. ప్రజల కష్టాలను చూసిన మంత్రి తుమ్మల శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు చేశారు. వరద నీటిని , మురుగు నీటిని రోడ్లపై పారకుండా నగరానికి వరద ముంపు, మురుగునీరు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో వరద నీటికి చెక్క పెట్టవచ్చని ఆలోచించి ఈ నిర్ణయానికి పూనుకున్నారు.

**దశాబ్దల సమస్యకు శాశ్వత పరిష్కారం...**

ఖమ్మం కార్పొరేషన్ లో చిన్నపాటి వర్షాలకు రోడ్లన్నీ వాగులు వంకలను తలపిస్తున్నాయి. ఆ వర్షాలకు మురుగు నిరంత రోడ్లపైకి చేరి తీవ్ర దుర్వాసన వెదజల్లడం, దోమల వ్యాప్తి చెందడంతో అపరిస్కృత వాతావరణం నెలకొంది. ఖమ్మం నగరాన్ని ఆకర్షణీయంగా అద్భుతంగా అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి రూపకల్పన చేశారు. ఈ నిర్మాణంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రోడ్లపై దుర్వాసన లేకుండా దోమల నివారణకు ఎంతగానో ఉపయోగపడనుంది. మురుగునీటి శుద్ధి కేంద్రంతో ఆ నీరు ఉపయోగంలోకి రానుంది. దీనిని పరిశ్రమలకు వ్యవసాయానికి వాడుకునే అవకాశం ఉంటుంది. అలాగే దీని నుంచి వచ్చిన వ్యర్థాలు సైతం సేంద్రీయ ఎరువులుగా వాడుకోవచ్చు. అండర్ డ్రైనేజీ వ్యవస్థతో ప్రజలకు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో రోగాల నుంచి కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రోడ్లపై ఎక్కడా కూడా మురుగు నీరు కనిపించదు.

# ప్రతి భారతీయ పౌరునికి ఆధార్ తప్పనిసరి

**ఆధార్ నమోదు ప్రక్రియను ఖచ్చితత్వం తో చేయండి : డి ఆర్ ఓ**

**చిత్తూరు, మార్చి 11: సికె న్యూస్ ప్రతినిధి**ఆధార్ నమోదు ప్రక్రియను ఎటువంటి తప్పులు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ ఆదేశించారు.

మంగళవారం జిల్లా సచివాలయం లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్ డేషన్ పై సంబంధిత శాఖల అధికారులకు డిఆర్ఓ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రతి భారతీయ పౌరునికి ఆధార్ తప్పనిసరి అని, ఆధార్ తో చాలా అంశాలు ముడిపడి ఉన్నాయని, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఆధార్ ప్రధానంగా ఉందని, ఆధార్ నమోదులో పొరపాట్లకు తావులేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 2011 నుండి ఆధార్ నమోదు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నదన్నారు. జిల్లాలో మొత్తం 226 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని, అందులో 117 గ్రామ/వార్డు సచివాలయాలు, 7 ఈ - సేవా సెంటర్ లు, 9 పోస్ట్ ఆఫీసులు, 9 బి ఎస్ ఎన్ ఎల్ ఆఫీసు లు, 14 బ్యాంక్ లు, 34 వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయ ద్వారా ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్ డేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ నిరంతర ప్రక్రియగా ఉందని 5 %-% 7 సం.ల మధ్య వయసులో ఒకసారి, 15-17 సం.ల వయసు మధ్యలో మరోసారి ఆధార్ అప్ డేషన్ తప్పనిసరి అన్నారు. గత 30 రోజుల నుండి 60,519 మందికి ఆధార్ నమోదు, అప్ డేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో డిఎల్డిఓ రవి కుమార్, ఎల్డిఎం హరీష్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, పోస్టల్ సూపరింటెండెంట్ లక్ష్మణ్, యూ ఐ డి ఏ ఐ రీజనల్ కార్యాలయం అసిస్టెంట్ మేనేజర్ దామోదర్, డిస్ట్రిక్ట్ కొ ఆర్డినేటర్ మురళి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచండి.

• కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి మార్చి 11 సికె న్యూస్ :** :నగరంలోని స్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ 33 వార్డు లోని హరిశ్చంద్ర స్మశాన వాటిక, దొబిఘాట్, సుందరయ్య నగర్, స్కావేంజర్స్ కాలని తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అధికారులతో కలసి కమిషనర్ పారిశుధ్య పనులను పరిశీలించారు. శ్మశానం చుట్టూ పక్కల ప్రాంతాల్లో చెత్త చెదారం ఉండడం పట్ల కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. స్మశానంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రజలు కమిషనర్ దృష్టి తెచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మశాన వాటికలను, దొబిఘాట్ ను శుభ్రంగా ఉంచాలని అన్నారు. స్మశాన వాటికలో కర్మక్రియలకు వచ్చే వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సుందరయ్య నగర్, రైల్వే కాలని, స్కావెంజర్స్ కాలనిలో ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈ.ఈ. రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు. రమణ, రాజు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి మూర్తి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి అన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్



**మార్చి 11 సికె న్యూస్ ::**తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సి.ఐ సుదర్శన్ ప్రసాద్ తనిఖీ చేశారు.ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా జరుగుతున్నాయి అని పేర్నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేసినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వంద మీటర్ల లోపు ఇతరులు ఎవరూ ఉండరాదని పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ హెచ్చరించారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చాంద్ భాష,సరస్వతి,మహిళ పోలీసులు రమాదేవి,సునీత,పాల్గొన్నారు.

## బాపట్ల వ్యవసాయ కళాశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం




**బాపట్ల మార్చ్ 11సికె న్యూస్ :**బాపట్ల వ్యవసాయ కళాశాలలో మార్చి 11న వ్యవసాయ విస్తరణ విభాగం ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బాపట్ల పట్టణానికి చెందిన ఐదుగురు వ్యక్తిత్వ వికాస నిపుణులు హాజరయ్యారు.

హాజరైన ప్రముఖులు:-

1. డా.సాయి బాబు-ఫారం ఫర్ బాపట్ల సెక్రటరీ
2. డా.విజయ్ కుమార్-రిటైర్డ్ ప్రొఫెసర్, ఐఐటి ఖరగ్పూర్
3. కె.రవిబాబు-ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల సభ్యులు
4. జి. వెంకటేశ్వర్లు-ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల సభ్యులు
5. మేడూరి సత్యనారాయణ-భారతీయ హేతువాద సంఘ కార్యదర్శి

ఎస్సీ - ఎస్టీ విద్యార్థుల కొరకు నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో హాజరైన నిపుణులు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్స్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, సమయ నియంత్రణ, ప్రొఫెషనల్ ఎథిక్స్ వంటి అంశాలపై విద్యార్థులకు కీలక సూచనలు, సలహాలు అందించారు. వారు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం, మెరుగైన ప్రజెంటేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడం, మరియు కెరీర్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఉదాహరణలతో వివరించారు.

ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన భవిష్యత్తులో విద్యార్థులకు అనుకూలమైన మార్గదర్శకం చేకూరుతుందని వ్యవసాయ విస్తరణ విభాగం ప్రొఫెసర్ అండ్ హెడ్ డా. సురేష్ కుమార్ తెలియపరచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్సీ- ఎస్టీ నిధుల వినియోగ సమన్వయకర్త డాక్టర్ కె. సుశీల మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ హామీల అమలు.....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఖమ్మం జిల్లాలో ఒక ఎకరం కూడా ఎండి పోవద్దు
- రాబోయే వారం రోజులలో రైతు భరోసా, సన్న వడ్ల బోనస్ నిధులు జమ
- 11 కోట్లతో అమ్మగూడెం లింకు రోడ్ల నిర్మాణానికి చర్యలు
- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి, మార్చి - 11:**రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంగళవారం మంత్రి, నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.

మంత్రి మండలంలోని అనాసాగర్ లో ఎం.జి.ఎం.ఆర్. ఈ.జి.ఎస్. నిధులు 18.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, నాచేపల్లిలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, అమ్మగూడెం 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రాజేశ్వరపురంలో 30 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్ల నిర్మాణాలను, చెరువు మాదారం రాజారాం పేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహకార సంఘం పెట్రోల్ బంకును, చెరువు మాధారంలో ఎం.జి.ఎన్. ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 20.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.

సదాశివాపురం ఎస్సీ కాలనీలో సి.ఆర్.ఆర్. నిధులు 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లకు, చెరువు మధారంలో ఎస్సీ కాలనీలో సి.ఆర్.ఆర్. నిధులు 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల నిర్మాణం జరిగిన వెంటనే వివరాలను ఎం.బి. రికార్డులను నమోదు చేసి వివరాలను అప్ డేట్ చేయాలని, నిర్మాణం జరిగిన వాటికి బిల్లుల చెల్లింపులు పూర్తి చేస్తామని తెలిపారు.

పంటలకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా నీటి పారుదల శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లాలో ఎక్కడా ఒక ఎకరం ఎండిపోవద్దని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు తప్పనిసరిగా అందేలా చూడాలని మంత్రి అన్నారు.

సదా శివపురం గ్రామానికి గతంలో ఉపాధి హామీ పథకం క్రింద సిసి రోడ్లు, డ్రెయిన్లు ఇచ్చామని, ప్రస్తుతం మరో 20 లక్షల రూపాయలు మంజూరు చేసామని, బాలసముద్రం కాల్వ రోడ్డు పనులు పది రోజులలో మొదలవుతాయని, ఎస్సీ కమ్యూనిటీ కోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. గతంలో వైఎస్సార్ హయంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను కట్టుకున్నామని, మొదటి విడత అసలు ఇల్లు లేని వారు కట్టుకోవాలని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని, ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు.

రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి విడత 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నిరంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతోందని అన్నారు.

నాచేపల్లి గ్రామంలో 30 లక్షలతో మంజూరు చేసుకున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని అన్నారు. మహిళలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు వేస్తున్నామని అన్నారు.

చెరువు మాధారంలో 20.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే వారం రోజులలో రైతు భరోసా, బోనస్ నిధులు విడుదల చేస్తామని అన్నారు.

కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు నిర్మిస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం వంటి పథకాలను మహిళల కోసం అమలు చేస్తున్నామని అన్నారు.

అమ్మగూడెం గ్రామంలో రాబోయే వర్షా కాలం లోపు పెండింగ్ రోడ్డు పనులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గ్రామం నుంచి 4 లింక్ రోడ్లను సుమారు 11 కోట్లతో మంజూరు చేసి టెండర్లు పిలిచామని, ఈ వేసవి కాలంలోనే ఆ రోడ్డు పనులు పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. గ్రామ సభలో ప్రజలు కోరుకున్న లింక్ రోడ్లను మంజూరు చేసుకున్నామని, మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ మొదటి వారంలో ఈ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.

చెన్నారం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నాబార్డు నిధులు 21.75 లక్షలతో నిర్మించిన గోదాంను మంత్రి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, 300 టన్నుల కేపాసిటి గోదాంను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, వానాకాలం పంటకు 1350 కోట్ల రూపాయల బోనస్ రైతులకు అందించామని, పెండింగ్ లో ఉన్న బోనస్ నిధులను వారం రోజులలో రైతుల ఖాతాలలో జమ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. యాసంగిలో పండించే సన్న వడ్లకు కూడా ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు.

మార్చి నెలాఖరు లోపు సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా నిధులు జమ చేస్తుందని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశామని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు.

రాజేశ్వరపురంలో సంవత్సరంలోగా 50 లక్షలను సీసీ రోడ్ల కోసం ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో పూర్తి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాలోని నిర్మానుషమైన ప్రదేశాలలో డ్రోన్ లతో నిఘా



• జిల్లా ఎస్పీ తుషార్ దూడి



**బాపట్ల మార్చ్ 11 సికె న్యూస్ :**అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్న బాపట్ల జిల్లా పోలీసులు చుందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దట్టమైన చెట్ల మధ్య పేకాట ఆడుతున్న స్థావరాన్ని డ్రోన్ ద్వారా గుర్తించిన పోలీస్ అధికారులు పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్న పోలీస్ అధికారులు అసాంఘిక కార్యలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోము జిల్లా ఎస్పీ తుషార్ దూడి బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడానికి నిర్మానుషమైన ప్రదేశాలలో నిఘా ఉంచడం కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నారు. డ్రోన్ ల సహాయంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది.బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యడ్లపల్లి గ్రామంలోని మారుమూల ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో చుండూరు ఎస్సై రహిమాన్ వారి సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకున్నారు. మారుమూల ప్రాంతం అవడంతో పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని గుర్తించడం కష్టతరంగా మారడంతో ఆ ప్రాంతంలో డ్రోన్ ను ఎగురవేసి దట్టమైన చెట్ల మధ్య పేకాట ఆడుతున్న వారిని గుర్తించి 10 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు నిర్మానుష్య ప్రదేశాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కలిసిన ఎంపీ మహేష్ కుమార్



**మార్చి 11, ఏలూరు సికె న్యూస్ ::** కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల సందరరేగా లోక్ సభ నుంచి మంగళవారం బయటకి వస్తున్న సమయంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కలిశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన నియోజకవర్గంలో చేపట్టిన అభివ ృద్ధి పనుల వివరాలను ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర హెూం మంత్రికి వివరించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివ ృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎంపీ మహేష్ కుమార్ కు హామీ ఇచ్చారు.